విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

సోమవారం 05 ఫిబ్రవరి 2024 8 పేజీలు

వైసీపీ ఎంపీ అభ్యర్థిపై వీడని ఉత్కంఠ

- తెరపైకి రోజుకో పేరు
- చెవిరెడ్డితో పాటు కొత్తగా అనిల్‌రెడ్డి
- మౌనంగా బాలినేని
- ప్రత్యామ్నాయం వైపు మాగుంట చూపు

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : వైసీపీ ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి ఎవరన్నదానిపై ఉత్కంఠ కొన సాగుతుంది. జిల్లాలో ఎనిమిది అసెంబ్లీ నియోజక వర్గాలకు గాను ఇప్పటికే అధికారికంగా ఏడు అసెంబ్లీ స్థానాల్లో అభ్యర్థులను ప్రకటించారు. ఇక ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గం నుండి బాలినేని శ్రీనివాసరెడ్డి బరిలో దిగనున్నారు. అయితే వైసీపీ అధికారికంగా ఇంకా ప్రకటించలేదు. అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థులు దాదాపు ఖరారు అయిన నేపథ్యంలో ఒంగోలు పార్లమెంట్ అబ్యర్థి ఎవరన్న దానిపై ఉత్కంఠ కొనసాగుతుంది. ప్రస్తుత పార్లమెంట్ సభ్యులుగా ఉన్న మాగుంట శ్రీనివాసరెడ్డి మరో సారి ఎంపీ టిక్కెట్టు ఆశిస్తున్నారు. మాగుంటకు ఈసారి టిక్కెట్టు ఇవ్వబోమని వైసీపీ అనధికారికంగా ప్రకటించింది. కొత్తగా ఒంగోలు పార్లమెంట్ రీజనల్ కో ఆర్డినేటర్‌గా వైసీపీకి చెందిన చిత్తూరు జిల్లా ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పేరు ప్రకటించారు. చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని ఎంపీ అభ్యర్థిగా దాదాపు ఖరారు అనే ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో కొత్తగా వైయస్ జగన్మోహన్‌రెడ్డికి స్వయాన తమ్ముడైన వైయస్ అనిల్‌రెడ్డి పేరు తెర మీదకు వచ్చింది. అంతకుముందు నగరి ఎమ్మెల్యే, మంత్రి రోజా పేరు కూడా వినిపించింది. ఇలా ఒంగోలు పార్ల మెంట్ అభ్యర్థి వైసీపీ తరపున రక రకాల పేర్లు ప్రచారంలోకి వస్తున్నాయి. ఎంపీ అభ్యర్థిగా మాగుంట శ్రీనివాసరెడ్డికే అవకాశం కల్పించాలని మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి అధిష్టానంపై ఒత్తిడి తెస్తున్నారు. జిల్లాలోనే మిగిలిన వైసీపీ అసెంబ్లీ అభ్యర్థులు కూడా మాగుంట అయితే బాగుంటుందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. వీరిలో కొందరు వైసీపీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లారు. మాగుంటకు టిక్కెట్టు ఇచ్చేందుకు వైసీపీ నిరాకరించడంతో అటు బాలినేనితో పాటు మిగిలిన వైసీపీ అసెంబ్లీ అభ్యర్థులు కూడా అసంతృప్తిగానే ఉన్నారు. బాలినేని అయితే బహిరంగంగానే తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. మాగుంటకు ఎంపీ టిక్కెట్టు ఇవ్వక పోతే తాను పోటీకి దూరంగా ఉంటానన్న సంకేతాలు ఇచ్చారు. గత రెండు రోజుల నుంచి బాలినేని హైదరాబాదులోనే ఉన్నారు. వైసీపీ తీసుకుంటున్న నిర్ణయాల పట్ల తన సన్నిహితులతో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఒకదశలో రాజకీయాలకు శాశ్వితంగా దూరంగా ఉంటే మంచిది కదా అన్న ఆలోచనకు వచ్చినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఒకప్పుడు వైసీపీలో చక్రం తిప్పిన బాలినేనికే టిక్కెట్టుపై ఉత్కంఠ నెలకొంది. ఇక బాలినేని హవా వైసీపీలో లేదు. తన టిక్కెట్టు తాను సాధించుకోవడమే కష్టంగా మారింది. ఇక బాలినేని మాట ఎవరింటారు, బాలినేనికి వైసీపీలో ఇలాంటి పరిస్థితి ఎందుకొచ్చింది. ఇలాంటి ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. మొత్తం మీద ఎంపీ అభ్యర్థి విషయంలో జిల్లాకు చెందిన వైసీపీ అభ్యర్థుల మాట వినే పరిస్థితి లేకపోవడంతో తెరమీదకు రోజుకోపేరు వినిపిస్తుంది. నిన్న మొన్నటి వరకు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పేరు వినిపించగా కొత్తగా అనిల్‌రెడ్డి పేరు రావడంతో వీరిద్దరిలో ఎవరికిస్తారనే దానిపై వైసీపీ శ్రేణుల్లో ఉత్కంఠ నెలకొంది.

రైతులకు రుణమాఫీ చేయాలి

- 8న నిరసనలు జయప్రదం చేయండి
- ఏపీ రైతు సంఘం పిలుపు

విశాలాంధ్ర-ఒంగోలు: రాష్ట్ర వ్యాప్తంగా ఒక పర్యాయం రైతు, కౌలురైతులకు రూ.2లక్షల వరుకు అన్ని రకాల పంటరుణాలు మాఫీ చేయాలని, కరువు, తుఫానుల వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం మరియు పంటల భీమా పథకం వెంటనే చెల్లించాలని, రైతులు, కౌలు రైతులు సాగుచేస్తున్న ప్రతి ఎకరానికి రూ. 15వేలు సాగు సాయం అందించాలని కోరుతూ ఫిబ్రవరి 8న కలక్టరేట్, ఆర్డీవో కార్యాలయాల వద్ద నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వడ్డే హనుమా రెడ్డి, కె.వీరారెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక మల్లయ్య లింగం భవనంలో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో వారు

మిగతా 2 లో ...

మస్తానయ్య జీవితం ఆదర్శనీయం

2 లో

మహిళల ఆర్థిక భరోసాకే ఆసరా: ఎంపీ

విశాలాంధ్ర - రేపల్లె : మహిళలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు అసరా పథ కాన్ని అమలు చేస్తున్నట్లు రాజ్యసభ సభ్యులు మోపి దేవి వెంకటరమణ రావు చెప్పారు.పట్టణంలోని సీత రామయోగిని కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ ఆసరా నాలుగవ విడత పంపిణీ కార్యక్ర మంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ఆశయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పలు సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లారని

మిగతా 2 లో ...

మహిళా పక్షపాతి జగన్: కోన

విశాలాంధ్ర - కర్లపాలెం : సీఎం జగన్ మహిళల పక్ష పాతి అని మహిళల ఆర్థికాభివృద్ధికి వైఎస్సార్ ఆసరా పథకం ఎంతగానో దోహదపడతుందని ఎమ్మెల్యే కోన రఘుపతి తెలిపారు. కర్లపాలెం మండల కేంద్రంలో ఆదివారం వైఎస్సార్ ఆసరా నగదు విడుదల సంబరాల సభను నిర్వహించారు. ఈ సందర్భంగా డ్వాక్రా మహిళలు సీఎం జగన్,ఎమ్మెల్యే కోన రఘుపతి చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం ఎమ్మెల్యే కోన రఘుపతి జ్యోతి ప్రజ్వలన చేసి సభలో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వ్యవసాయ రుణాలు,డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తామని చెప్పి చేయకుండా ప్రజలను మోసం చేశారని చెప్పారు. సీఎం జగన్ ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు డ్వాక్రా రుణమాఫీ భాగంగా వైఎస్సార్

మిగతా 2 లో ...

నీటి కోసం రోడ్డెక్కిన గ్రామస్తులు 2

కసాయిని అరెస్టు చేయాలి.. 3

కూలిన మూడంతస్తుల భవనం 4

ఉపాధ్యాయుల సంక్షేమమే ధ్యేయం

- ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షులు సాయిశ్రీనివాస్
- ఘనంగా 77వ వార్షిక కౌన్సిల్ సమావేశం

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ఉపాధ్యాయుల సంక్షేమమే ఎస్టీయూ ధ్యేయమని ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షులు ఎల్.సాయి శ్రీనివాస్ తెలిపారు. రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) జిల్లా శాఖ 77వ వార్షిక కౌన్సిల్ సమావేశం పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద ఉన్న ఎన్జీవో హోంలో ఆదివారం జరిగింది. ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు బడుగు శ్రీనివాస్ జిల్లా స్థాయిలో జరిగిన ఎస్టీయూ ముఖ్య ఉద్దేశాలు,నియమ నిబంధనలు, కమిటీలు సంబంధిత విషయాలను సభ్యులందరికీ తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు సాయి ్శ్రీనివాస్ మాట్లాడుతూ ఉపాధ్యాయ అధ్యాపకుల సంక్షేమమే ధ్యేయంగా విద్యారంగ సమస్యల పరిష్కా రమే మార్గంగా ఎస్టీయూ ఆవిర్భవించిందన్నారు. ఎస్టీయూ ఏర్పడిన నాటి నుండి నేటి వరకు నీతి నిజాయితీ,క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేస్తూ ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద బడుగు బలహీన మధ్య తరగతి వర్గాల పిల్లల అభివృద్ధి కోసం విద్యా రంగంలో ప్రభుత్వం చేస్తున్న అనాలోచిత నిర్ణయాలపై ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం కోసం ప్రయ త్నిస్తూ ఎన్నో సౌలభ్యాలు, సౌకర్యాలు సాధించింద న్నారు. నిబద్ధత గల ఎస్టీయూలో బాధ్యునిగా ఉన్నం దుకు గర్విస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ విధానాలను ఎప్పటికప్పుడు ఎత్తిచూపుతో నిరంకుశ విధానాలను ఖండిస్తూ ఉన్నత పాఠశాలలకు బోధనేతర సిబ్బంది నియామకం కొరకు అధికారులకు ఎప్పటికప్పుడు తెలుపుతున్నామన్నారు. ఉపాధ్యాయులు పెట్టుకున్న పిఎఫ్, ఏపీ జి.ఎల్.ఐ,సరెండర్ లీవ్స్,మెడికల్ రియం బర్స్మెంట్ క్లైములు కోసం నిధులు విడుదల చేయాలని కోరారు. జిల్లా శాఖ పక్షాన శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నప్పటికీ ఉద్యమాలు ప్రభుత్వ నియంతృత్వ పోకడలతో ప్రధానమైన సమస్యల పరిష్కారం కాకపోవడం విచారించదగ్గ అంశం అన్నారు. ఏఐఎస్టిఎఫ్ ఆర్థిక కార్యదర్శి జోసెఫ్ సుధీర్ బాబు మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఉన్న సమస్య లను పరిష్కరించడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫల మైందన్నారు. ఉపాధ్యాయులు బ్యాంకు రుణాలకు అప్లై చేసుకోవడానికి కూడా వీలులేని పరిస్థితులు

మిగతా 2 లో ...

క్రీడలపైనా ఆసక్తి ఉండాలి

విశాలాంధ్ర-అద్దంకి; విద్యార్థులు చిన్ననాటి నుండి విద్యతో పాటు క్రీడల పట్ల ఆసక్తిని కలిగి ఉండాలని నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త పానెం హనిమిరెడ్డి అన్నారు. స్థానిక మార్కెట్ యార్డ్ కార్యాలయ ఆవరణలో అద్దంకి రోలర్స్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న చిన్నారుల స్కేటింగ్ టోర్నమెంట్ కార్యక్రమానికి ఆదివారం హనిమిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భముగా హనిమిరెడ్డి మాట్లాడుతూ విద్యతో పాటు చిన్నతనం నుండి క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించుకునేందుకు విద్యార్థుల తల్లిదండ్రులు చిన్నారులను ప్రోత్సహించాలన్నారు. పోటీలలో గెలుపొందిన విజేతలకు హనిమిరెడ్డి బహుమతులను ప్రధానం చేశారు.కార్యక్రమంలో పట్టణ వైసీపీ అధ్యక్షులు కాకాని రాధాకృష్ణమూర్తి, మున్సిపల్ వైస్‌చైర్మన్ దేసు పద్మేష్,వార్డు కౌన్సిలర్ కొమ్మాలపాటి సుధీర్ తదితరులు పాలొన్నారు.

దేవపాలన కావ్యాలు స్ఫూర్తిదాయకం

విశాలాంధ్ర-అద్దంకి ; దేవపాలన కావ్యాలు నేటి యువరచయితలకు స్ఫూర్తిదాయకమని పుట్టంరాజు బుల్లెయ్య రామలక్ష్మమ్మ చారిటబుల్ ట్రస్టు అధ్యక్షులు పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి అన్నారు. ఆదివారం స్థానిక మారంవారి సేవా సదన్ నందు ప్రముఖ కవి విశ్రాంత ఆర్జెడి డా,ఉబ్బ దేవపాలనకు పుట్టంరాజు బుల్లెయ్య, రామలక్ష్మమ్మల సాహితీ పురస్కార సభ జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న ట్రస్టు అధ్యక్షులు పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి మాట్లాడుతూ డా,ఉబ్బ దేవపాలన మట్టిని, కర్షకుణ్ణి, కార్మికుణ్ణి వస్తువులుగా తీసుకొని అభ్యుదయ భావాలతో చక్కని,చిక్కని కవిత్వాన్ని తన కావ్యాలతో సమాజానికి అందించారన్నారు. దేవపాలన రచించిన వేటకొడవలి, వేదనా విపంచి, బ్రతుకులాట, జ్ఞానపథం, చందలూరి చరిత్ర పుస్తకాలపై శ్రీమాన్ నారాయణం బాల సుబ్రహ్మణ్యం, డివియం, సత్యన్నారాయణ, వారణాసి రఘురామ శర్మలు ప్రసంగించారు. అనంతరం సన్మాన గ్రహీత దేవపాలనకు పుట్టంరాజు బుల్లెయ్య రామలక్ష్మమ్మల సాహిత్య పురస్కారం-2024 పురస్కార ద్రవ్యం 5వేలును,పట్టు వస్త్రాలు,జ్ఞాపికను పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి, శైలజ దంపతులు అందజేశారు. సాహితీ మిత్రమండలి కార్యవర్గం దేవపాలనను గజమాలతో ఘనంగా సన్మానించారు.

బ్రహ్మానందరెడ్డి సేవలు చిరస్మరణీయం

విశాలాంధ్ర-కనిగిరి : ఏరువారిపల్లి మాజీ సర్పంచ్, ఎర్రజెండ ముద్దుబిడ్డ కామ్రేడ్ స్వర్గీయ ఏరువా బ్రహ్మానందరెడ్డి సేవలు

చిరస్మరణీయమని సీపీఐ మండల కార్యదర్శి జిపి రామారావు అన్నారు. ఆదివారం సిపిఐ ఆధ్వర్యంలో కనిగిరిలోని కాశిరెడ్డి కాలనీ శాఖ నందు కామ్రేడ్ ఏరువ బ్రహ్మానందరెడ్డి ఐదో వర్ధంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా మహానంద రెడ్డి చేసిన సేవలను, త్యాగాలను పార్టీ శ్రేణులకు వివరించారు. భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా మహానంద రెడ్డి ఆశయాలకు కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమం ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు గుజ్జుల బాలిరెడ్డి, దళిత హక్కుల పోరాట సమితి ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి పందిటి మోహన్, ఏఐటీయూసీ నాయకులు షేక్. కాశింవలి, ఏరువారిపల్లి శాఖ కార్యదర్శి షేక్ ఖాసిం వలి, ఏఐఎస్ఎఫ్ నాయకులు నియోజకవర్గ అధ్యక్షులు పవన్ కళ్యాణ్, మండల కన్వీనర్ సయ్యద్ ఇఫ్ రాజ్, కనిగిరి పట్టణ కన్వీనర్ గూడూరి సురేష్, చింతమ రాము పాల్గొన్నారు.

నేటి తరానికి మస్తానయ్య జీవితం ఆదర్శం

సీపీఐ జిల్లా కార్యదర్శి నారాయణ

విశాలాంధ్ర-పామూరు : పేద బడుగు బలహీన వర్గాల సమస్యలపై నిత్యం పోరాడుతూ అమరుడైన నీరుకట్టు మస్తానయ్య జీవితం నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ అన్నారు. ఆదివారం మస్తానయ్య 25వ వర్ధంతి సభ స్థానిక గుజ్జుల ఎర్రమందారెడ్డి భవన్‌లో ఆకుల మోహన్ రావు అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా నారాయణ మాట్లాడుతూ మస్తానయ్య మరణించి 25 సంవత్సరాలు గడిచినప్పటికీ పేద ప్రజల గుండెల్లో జీవించి ఉన్నారని తెలిపారు. మతసామరస్యానికి మస్తానయ్య చేసిన కృషి ఎనలేనిదన్నారు. వలస వచ్చిన ఎంతోమంది పేద కుటుంబాలకు పట్టణంలో ఇంటి స్థలాలు ఇప్పించి పలు కాలనీలు ఏర్పాటుకు మస్తానయ్య మార్గదర్శకుడని అన్నారు. చదువు లేకపోయినప్పటికీ రాజకీయాల పట్ల మక్కువ ఎక్కువ అని, ప్రతిరోజూ తన శిష్యులు చేత విశాలాంధ్ర దిన పత్రికను మస్తానయ్య చదివించుకునేవారిని తెలిపారు. నేడు రాజకీయాలు భ్రష్టు పెట్టాయని, మత విద్వేషాలు రెచ్చగొట్టి తద్వారా లబ్ధి పొందేందుకు బిజెపి ప్రయత్నిస్తున్నదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధిని మరిచి సంక్షేమ పథకాల పేరుతో ఓట్లు కొనుగోలు చేసి మరల అధికారంలోకి రావాలని ప్రయత్నిస్తున్నదన్నారు. కమ్యూనిస్టులుగా అధికార వైసీపీ ప్రభుత్వం, ప్రతిపక్ష తెలుగుదేశం జనసేన పార్టీలు భారతీయ జనతా పార్టీకి అనుబంధ సంస్థలు గా మారాయని విమర్శించారు. రాబోయే 2024 ఎన్నికల్లో బిజెపికి మద్దతు పలికే పార్టీలకు తగిన గుణపాఠం కమ్యూనిస్టులుగా చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదన్నారు. ముందుగా కందుకూర్ రోడ్డు లోని మస్తానయ్య స్థూపం వద్ద పూలమాలతో ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సయ్యద్ మౌలాలి, సిపిఐ మండల కార్యదర్శి పోతల ప్రభాకర్, వజ్రాల సుబ్బారావు, పాలపర్తి మస్తాన్ రావు, షేక్ పెద మస్తాన్, రాగిపాటి సూరిబాబు, ఇండ్ల నరసింహారావు పాల్గొన్నారు.

నీటి కోసం రోడ్డెక్కిన గ్రామస్తులు

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : దోర్నాల మండలంలో ఎక్కడ చూసినా ప్రజలు నీటి కోసం అల్లాడుతున్నారు. శనివారం మంచినీటి కోసం దోర్నాల మండలం చింతల అగ్రహారం ఎస్సీ కాలనీ వాసులు, కతకాలిపల్లి గ్రామవాసులు, నీటి కోసం ఖాళీ బిందెలతో రోడ్డెక్కారు. రోడ్డుపై బైఠాయించడంతో భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. నీటి కష్టాలను తీర్చండి మహా ప్రభో అంటూ అధికారులను వేడుకుంటున్నారు. గతంలో ట్యాంకర్ రూపంలో నీటినందించారని, ప్రస్తుతం అవి కూడా లేవని గ్రామస్తులు వాపోయారు. నిరసనకారులకి వాహనదారులకి స్వల్ప వాగ్వాదం చోటు చేసుకుంది. ఎన్నికలు వస్తే నాయకులు వస్తారని, సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్తే పట్టించుకునే నాథుడే లేడని ఇప్పటికైనా నాయకులు, అధికారులు స్పందించాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో నీటికి తీవ్ర ఇబ్బందిగా ఉందని, ఇప్పుడే ఇలా ఉంటే, రేపు వేసవికాలంలో ఇంకా ఇబ్బందిపడతావని, వారు తెలియజేశారు.స్పందించకపోతే దోర్నాల్లో భారీగా ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. పోలీసులు ఆందోళనకారులతో మాట్లాడి అధికారులతో మాట్లాడతానని చెప్పడంతో విరమించుకున్నారు.

భైరవకోనను సందర్శించిన రాఘవరెడ్డి

విశాలాంధ్ర-సీఎస్‌పురం : జిల్లాలోని ప్రసిద్ధి పుణ్య క్షేత్రమైన పర్యాటక కేంద్ర మైన భైరవకోనను ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి కుమారుడు మాగుంట రాఘవరెడ్డి ఆదివారం సందర్శించారు. ముందుగా మాగుంట రాఘవరెడ్డి భైరవకోనలోని జలపాతాన్ని సందర్శించి అనంతరం త్రిముక దుర్గాంబ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భైరవకోన చైర్మన్ సిద్ధు రమణారెడ్డి ఆధ్వర్యంలో పూజారులు ఆయనను దుశ్శాలువాతో సత్కరించి తీర్ధ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోనే అతి పురాతనమైన శైవక్షేత్రం భైరవకోనను సందర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. భైరవకోను మొదటి సారిగా చూడటం ఒక విశేషంగా ఉందన్నారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ భువనగిరి వెంకటయ్య, వైసీపీ నాయకులు మేకల బాలు, బోయమడుగుల సర్పంచి బొట్ల చిరంజీవి, వైసీపీ జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి పాలకొల్లు వెంకటేశ్వరరెడ్డి, కనిగిరి నియోజకవర్గ వైసీపీ యూత్ నాయకులు రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

ఉపాధ్యాయుల సంక్షేమమే ఎస్టీయూ ధ్యేయం

ఏర్పడ్డాయన్నారు.ప్రభుత్వం వెంటనే ఉపాధ్యా యులు పెట్టుకున్న లోన్స్ ఎలాంటి నియమ నిబంధనలు షరతులు లేకుండా రుణాలు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం పి.ఆర్.సిని ప్రకటించాలని లేని పక్షంలో తక్షణమే ఐ.ఆర్ ప్రకటించాలన్నారు.ఎప్పటి నుంచో పెండింగ్‌లో ఉన్న డిఏ బకాయిలు విడుదల చేయాలని కోరారు.కొంతమంది ఉపాధ్యా యులు సి.ఎస్.సి ద్వారా బదిలీపై వచ్చిన వారికి గత ఏడు నెలల నుండి జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితుల్లో ప్రభుత్వం ఉన్నారన్నారు.ప్రభుత్వం వెంటనే వారికి జీతాలను విడుదల చేయాలని కోరారు.ప్రభుత్వం తీసుకువ చ్చిన జీవో నెంబర్ 117 రద్దు, సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని, ఓ.పి.ఎస్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం అనంతరం ఎస్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి గుడివాడ అమర్నాథ్ ఎస్టియు సభ్యులందరికీ బ్యాగులను పంపిణీ చేశారు.ఈ బ్యాగులను అందజేశారు. ఎస్టీయూ శాఖకు బ్యాగులు అందించిన గుంటూరు జిల్లా మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ ఎస్టియు తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సీనియర్ నాయకులు జేబీ శ్రీధర్, ఫైనాన్షియల్ సెక్రటరీ ప్రభాకర్, జిల్లా గౌరవ అధ్యక్షులు ఎన్.సుబ్బారావు, ఉపాధ్యాయ వాణి కన్వీనర్ పీవీ నాగరాజు,జిల్లా మైనార్టీ కన్వీనర్ ఎన్.బి.సుభాని,అడిషనల్ జనరల్ సెక్రటరీ జి.శ్రీనివాస్,స్టేట్ కమిటీ మెంబర్ ఉదయ్ శంకర్, ఎస్టియు కమిటీ సభ్యులు అయినా శివాంజనేయులు, నారాయణమూర్తి, వెంకటేశ్వర్లు, నారాయణ, రామారావు, బాలకోటేశ్వరరావు, గుడారంకయ్య నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థిక భరోసాకే ఆసరా: ఎంపీ

చెప్పారు మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసేం దుకు ఆసరా పథకం ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించుకునేలా ఆర్థిక సహ కారం అందించటమే లక్ష్యమన్నారు.మండలంలో వైఎస్ఆర్ ఆసరా పథకం నాలుగవ విడత కార్యక్రమం వారోత్సవాల సందర్భంగా అర్హులైన 1309 స్వయం సహాయక సంఘ సభ్యులకు రూ.10.83 కోట్ల చెక్కును అందజేశారు. రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చెయ్యాలని మహిళలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ గణేష్,రూరల్ అధ్యక్షుడు గాదె వేంకయ్యబాబు, గద్దం రాధ కృష్ణ మూర్తి, వైసీపీ నాయకులు అధికారులు పాల్గొన్నారు.

మహిళా పక్షపాతి జగన్: కోన

ఆసరా పథకం అమలు చేస్తున్నారని వివరించారు.రాష్ట్రంలో ఆర్థిక సమస్యలున్నప్పటికీ వైఎస్సార్ ఆసరా పథకంలో నాలుగు దఫాలుగా నగదు విడుదల చేశారని కోన తెలిపారు.బడుగు బలహీనవర్గాల మహిళల అభ్యున్నతి కోసం వైఎస్సార్ చేయూత పథకంతో రూ.18,750లు, ఉన్నత వర్గాలలోని పేదమహిళల కోసం ఈబీసీ నేస్తం పథకంలో రూ.15వేలు, కాపునేస్తం పథకం ద్వారా రూ.15వేలు అందజేస్తున్న ఘనత సీఎం జగన్కే దక్కుతుందన్నారు. రాజకీయాలకు,కులమతాలకు అతీతంగా అర్హులైన ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలను ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు.వైఎస్సార్ ఆసరా నాల్గవ విడతగా కర్లపాలెం మండలానికి 1079 గ్రూపులకుగాను రూ.9.81కోట్ల మెగా బ్యాంకు చెక్కును ఎమ్మెల్యే కోన సమైఖ్య సంఘాల మహిళలకు అందజేశారు.ఇప్పటి వరకు కర్లపాలెం మండలానికి సుమారుగా రూ.39.26 కోట్ల నగదు వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా అక్కచెల్లెమ్మల బ్యాంకు అకౌంటుకు సీఎం జగన్ జమ చేశారని వివరించారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు యల్లాపుల ఏడుకొండలు, ఎంపీపీ యారం వనజ, ఏఎంసీ చైర్మన్ దొంతిబోయిన సీతారామిరెడ్డి,సర్పంచ్ నక్క లలిత కుమారి,ఎంపీటీసీ ఆఫీఫ్, ఏపీఎం శ్రీనివాసరెడ్డి, మండపాటి పరమానందకుమార్, పేరాల సురేష్, నాదెండ్ల భానుప్రసాద్, చిక్కాల సాగర్, ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు ,కార్యకర్తలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రైతులకు రుణమాఫీ చేయాలి

మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతంగ సమస్యల పట్ల చిన్నచూపు చూస్తున్నాయన్నారు. రైతుల పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడంతో పాటు, సకాలంలో సాగునీరు అందించడంలో, సబ్సిడీలో విత్తనాలు ఎరువులు పురుగుల మందులు అందించడంలో పూర్తిగా విఫలమయ్యాయన్నారు. జిల్లాలో వెలిగొండ ప్రాజెక్టుకు పూర్తిస్థాయిలో నిధులు కేటాయించి పూర్తి చేయటంతో పాటు, నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అలాగే గుండ్లకమ్మ ప్రాజెక్టుకు రెండు, మూడవ నెంబర్ గేట్లను నిర్మించడంతోపాటుగా రెండు టీఎంసీల సాగర్ జలాలతో గుండ్లకమ్మ జలాశయాన్ని నింపాలన్నారు. కాల్వలలో జంగిల్ క్లియరెన్స్ చేసి చివరి భూముల వరకు సాగునీరు అందించి పంటలను కాపాడాలన్నారు. ఒంగోలుతో పాటు 45 గ్రామాల ప్రజల దాహార్తిని తీర్చాలని డిమాండ్ చేశారు. పలు రైతాంగ సమస్యలపై ఈనెల 8న నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమాలలో రైతులు, రైతు కూలీలు, కౌలు రైతులు, ప్రజలు విలువగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ వెంకటేశ్వర్లు, జిల్లా సమితి నాయకులు ఎస్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

టీడీపీ అధికారంలోకి రావడం ఖాయం: ఉగ్ర
వైసీపీని వీడిన 17 కుటుంబాలు

విశాలాంధ్ర-పీసీపల్లి : రానున్న 2024 సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని మాజీ ఎమ్మెల్యే కనిగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి అన్నారు. ఆదివారం అమరావతి గ్రౌండ్స్ లో పీసీపల్లి మండలంలోని ముద్దపాడు పంచాయతీ ఉప సర్పంచ్ బండారు విష్ణు ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన 17 కుటుంబాలు వైసీపీని వీడి టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వీరికి ఉగ్ర టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉగ్ర మాట్లాడుతూ ఎలాంటి అభివృద్ధి చేయకుండా ప్రజల సొమ్మును అప్పనంగా దోచేస్తున్న వైసీపీ నాయకులకు గుణపాఠం చెప్పటానికి ప్రజలు సిద్ధమయ్యారన్నారు. వైసిపి ప్రభుత్వం మోసపూరిత మాటలు హామీలు నమ్మి ప్రజలు మోసపోయారని వైసీపీకి ఎందుకు ఓటువేసామా అని ప్రజలు నెత్తినోరు కొట్టుకునే పరిస్థితికి తీసుకొచ్చారని విమర్శించారు. రానున్న 2024 ఎన్నికల్లో మన అందరం కష్టపడి చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిని కనిగిరి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చేలా శ్రమించాలన్నారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

టీడీపీలోకి 41 కుటుంబాలు

విశాలాంధ్ర-పామూరు : వైసిపి ప్రభుత్వం నాలుగున్నర సంవత్సరములు కాలములో అభివృద్ధిని మరిచి సొంత ప్రయోజనాల కోసం పాకులాడుతున్నదని కనిగిరి మాజీ శాసనసభ్యులు టిడిపి ఇన్చార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని దాదిరెడ్డిపల్లి సర్పంచ్ బద్దిపూడి సారమ్మ మార్కు ఆధ్వర్యంలో 41 కుటుంబాలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరగా వారికి కండువలు కప్పి సాదరముగా పార్టీలోకి ఉగ్ర నరసింహారెడ్డి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవినీతి అరాచక విధ్వంసిక పాలన సాగించి సంక్షేమం పేరుతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మనుషులు దోసుకు తింటున్నారని విమర్శించారు. ప్రశ్నించే ప్రతిపక్ష పార్టీలపై అక్రమ కేసులు బనాయించి పోలీసులు చేత వేధింపులకు గురి చేయడం, కేసులు నమోదు చేయించడం లాంటి దుశ్చర్యలకు పాల్పడే వైసీపీ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయన్నారు. రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలన్నారు. పార్టీలో చేరిన వారంతా పాతవారిని కలుపుకొని తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయాలన్నారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, బొల్లా నరసింహారావు చౌదరి, యారవ శ్రీనివాసులు, మన్నం రమణయ్య, దేవరపు మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్‌పై అవగాహన ఉండాలి

విశాలాంధ్ర-ఒంగోలు : ప్రపంచ క్యాన్సర్ డే సందర్భంగా బి.ఎం.ఆర్ అర్జున్ ఇన్‌ఫ్రా సౌజన్యంతో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మినీస్టేడియం నుండి కలెక్టరేట్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలకు వివిధ డయాగ్నస్టిక్ సెంటర్లు రాయితీపై అందిస్తున్న కూపన్లను విడుదల చేశారు. క్యాన్సర్‌పై జిల్లాలో అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వైద్యులు తెలిపారు. మనం తీసుకునే ఆహారం, వాతావరణంలో మార్పులతోపాటు జీవన విధానంలో వచ్చే మార్పులతో క్యాన్సర్ వస్తుందన్నారు. ప్రాథమిక దశలోనే గుర్తించి వైద్య సహాయం పొందితే వ్యాధి నుంచి బయటపడవచ్చని అవగాహన లేకపోవటం వల్ల ఎక్కువ శాతం మరణాల దిశగా చేరుకోవాల్సి వస్తుందన్నారు. 2020 లెక్కల ప్రకారం క్యాన్సర్ సోకిన వారిలో 50శాతం అవగాహన లేకపోవటం వల్ల మృత్యువాత పడుతు న్నారన్నారు. 2040కల్లా వ్యాధిగ్రస్తుల సంఖ్య 60 శాతం పెరిగే అవకాశం ఉందని గణాంకాలు చెబుతున్నాయన్నారు. రిమ్స్ ఆర్.ఎం.ఓ డాక్టర్ తిరుమలరావు, అర్జున్ ఇన్‌ఫ్రా అధిపతులు బొమ్మిశెట్టి శంకరరావు, బొమ్మిశెట్టి అర్జున్, హెచ్‌సిజి ఎం.ఎస్.ఆర్. క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ వైద్యులు రఘునాథ్, రామకృష్ణ, రమణారెడ్డి పాల్గొన్నారు.

భార్య మృతికి కారకుడైన కసాయిని అరెస్ట్ చేయాలి

దళిత నాయకుల డిమాండ్

విశాలాంధ్ర-ఒంగోలు : కులాంతర వివాహం చేసుకున్న దళిత యువతి లింగతోటి తులసి మృతికి కారకుడైన రౌడీ మొగుడు కేసిన సాయి రాఘవేంద్రపై ఐపిసి 306 ఎస్సీ ఎస్టీ యాక్ట్ ప్రకారం అరెస్టు చేయాలని దళిత నాయకులు నీలం నాగేంద్రరావు, చప్పిడి వెంగలరావు, దారా అంజయ్య ఆదివారం డిమాం డ్ చేశారు. ఒంగోలు నెహ్రూ కాలనీలోని లింగతోటి తులసి ఎస్సీ కులానికి చెందిన యువతిని ఒంగోలులోని కొప్పోలు రోడ్డు ఇందిరా కాలనీకి చెందిన కేసన సాయి ప్రేమిస్తున్నానని వెంటబడి వేధించాడు. కేసన సాయి జులాయిగా తిరుగుతూ తెలుగుదేశం పార్టీ మాజీ ఎంఎల్ఏ జనార్ధన్ గౌడుగు నీడలో తిరుగుతుండేవాడు. అమాయకురాలైన దళిత యువతి లింగతోటి తులసిని, ఆమె కుటుంబ సభ్యులను బెదిరించి గత సంవత్సరం ఫిబ్రవరి 5వ తేదీన బలవంతంగా వివాహం చేసుకున్నాడన్నారు. అప్పటినుండి జులైగా తిరుగుతూ ప్రశ్నించిన తులసిని వారి తల్లిదండ్రులని బెదిరించేవాడు అన్నారు.

ఈ క్రమంలో తులసిపై అనుమానంతో వేధించి, హింసించడంతో అదేమని అడిగిన బంధువులను చంపుతామని కేసినేనీ సాయి బెదిరించాడు అన్నారు. సాయిపై ఒంగోలు పోలీస్ స్టేషన్లో రౌడీషీట్ నమోదయిందన్నారు. అయినా సాయి ప్రవర్తనలో మార్పు రాక విచ్చలవిడిగా పొలిటికల్ సపోర్టుతో పెట్రేగిపోయాడన్నారు. తులసి భర్త శాడిజానికి తట్టుకోలేక తన పుట్టింటికి వచ్చింది. తన బంధువులకు ఆరోగ్యం బాగో లేకపోవడంతో ఒంగోలు రిమ్స్ హాస్పిటల్‌కి వెళ్లి తిరిగి తన బంధువుతో మోటార్ సైకిల్ పై ఇంటికి వచ్చింది. అవకాశం కోసం ఎదురుచూస్తున్న సాయి ఇంటికి వచ్చి తులసిని చావబాదాడు. అడ్డువచ్చిన తల్లిదండ్రులను బంధువులపైన హత్య ప్రయత్నం చేశాడు. ఈ ఘటనతో నిద్రపోయిన తులసి ఓసి కులానికి చెందిన కేసనసాయి శాడిస్టు భర్తతో భయపడిపోయి అవమానంతో ఎలుకల మందు తాగింది ఒంగోలు రిమ్స్ హాస్పటల్లో చికిత్స పొందుతూ శనివారం మరణించింది అన్నారు. డాక్టర్లు పోస్టుమార్టం నిర్వహించారు. డి.ఎస్.పి కిషోర్ బాబు, సిఐ భక్తవత్సల రెడ్డి సుమతి బంధువులను రిమ్స్ హాస్పటల్ వద్ద విచారించారు. ఎస్సీ కులానికి చెందిన తులసి వేధించి అవమానించి ఆత్మహత్యకు ప్రేరేపించిన ఇతర కులానికి చెందిన శాడిస్ట్ భర్తపై ఐపిసి 304 (బి) తో పాటు ఐపిసి 306 కింద ఎస్సీ ఎస్టీ అక్ట్ ప్రకారం అరెస్టు చేయాలని దళిత నాయకులు ఎస్పీకి విజ్ఞప్తి చేశారు.

లారీల్లో అక్రమంగా గ్రానైట్ తరలింపు



విశాలాంధ్ర-చీమకుర్తి : గెలాక్సీ టౌన్ చీమకుర్తి నుండి గుళ్ళాపల్లి గ్రోత్ సెంటర్ లోని గ్రానైట్ ఫ్యాక్టరీలకు అక్రమంగా మైనింగ్ పరిమిట్లు, వే బిల్లులు లేకుండా దొడ్డి దారిన అధిక సంఖ్యలో లారీ భారీ లోళ్లతో అక్రమార్గాన గుల్లాపల్లి గ్రోత్ సెంటర్కు చేరుతున్నాయి. వీటిపై ఎలాంటి తనిఖీలు లేవు, ఇవి చీమకుర్తి నుండి పాటిమీదపాలెం, పల్లామల్లి, ఏకునుంబాధ, దొడ్డవరం, మల్లవరం, వెల్లంపల్లి, గుళ్ళాపల్లి హైవేపైనుండి గోత్ సెంటర్ వరకు చేరుతున్నాయి ఇవి రాత్రంనక, పగలనకా ఇదే రోడ్లో వెళ్ళటం వలన రోడ్లు బాగా చెడిపోయి ప్రజలు ఇబ్బంది పడుతున్నామని, ఇదే కాకుండా డంపింగ్ యార్డ్ లో ఎలాంటి అనుమతులు లేకుండా కొండలాంటి బండలను, పరిమిట్లు లేకుండా ఏదేచ్చగా లోడ్ చేసుకుని గ్రానైట్ ఫ్యాక్టరీలకు విక్రయిస్తున్నారని, సంబంధిత అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. కాబట్టి మైనింగ్ అధికారులు స్పందించి ఈ అక్రమ రవాణాను వెంటనే ఆపవలసిందిగా స్థానికులు కోరుతున్నారు.

మాలమహానాడు నియోజకవర్గ
యువత అధ్యక్షుడిగా కిషోర్‌బాబు

విశాలాంధ్ర-ముండ్లమూరు : దర్శి నియోజకవర్గ మాల మహానాడు యువత అధ్యక్షుడిగా ముండ్లమూరు మండలంలోని మక్కినేని వారి పాలెం గ్రామానికి చెందిన కిషోర్ బాబుని ఎంపిక చేస్తూ మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య వద్దనుండి నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా మాల మహానాడు వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్మ తోటి పౌలు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కిషోర్ బాబు జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్నాడు ఎంపిక కావడం పట్ల అభినందనలు తెలిపారు. అభినందనలు తెలిపిన వారిలో దర్శి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి బొటుకు రమేష్ బాబు, దర్శి నియోజకవర్గ జనసేన నాయకులు గరికపాటి వెంకట్, ముండ్లమూరు మండల టిడిపి అధ్యక్షుడు కూరపాటి శ్రీనివాసరావు, ముండ్లమూరు మండల జనసేన పార్టీ మండల అధ్యక్షుడు తోట రామారావు, అభినందనలు తెలిపారు.

రేపు దివ్యాంగులకు ఉపకరణముల పంపిణీ

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : మార్కాపురంలో ఈ నెల 6వ తేదీన దివ్యాంగులు, వయో వృద్ధులకు అలింకో సంస్థ హైదరాబాద్ ఆధ్వర్యంలో మంజూరు చేసిన ఉపకరణములను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు ప్రకాశం జిల్లా విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సహాయ సంస్థ జిల్లా మేనేజర్, సహాయ సంచాలకులు జి. అర్చన తెలిపారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ ఐఏఎస్ గారి ఆధ్వర్యములో మార్కాపురం మార్కెట్ యార్డు అవరణలో శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ ఏఎల్ఎమ్ సీఓ సారధ్యంలో 2020 జనవరిలో మార్కాపురం, యర్రగొండపాలెంలలో ఉపకరణముల మంజూరుకు గుర్తింపు శిబిరం నిర్వహించారు. ఆ శిబిరంలలో అర్హులను ఎంపిక చేశారు. వీరందరికీ అప్పటిలో నమోదు చేసిన వీల్ ఛైర్స్, ట్రై సైకిల్స్, బ్యాటరీ ఆపరేటడ్ ట్రై సైకిల్స్, సంక కర్రలు, అందుల చేతి కర్రలు, శ్రవణ యంత్రములు తదితర ఉపకరణముల ఉచితంగా అందచేయనున్నట్లు ఆమె చెప్పారు. అప్పటిలో ఈ శిబిరమునకు హాజరై రశీదు పొందిన దివ్యాంగులు, వయో వృద్ధులు అందరూ సదరు రశీదుతో పాటు సదరం సర్టిఫికెట్, ఆధార్ కార్డు, ఆదాయసర్టిఫికెట్, యూడి ఐడి కార్డు, మూడు ఫోటోలు తీసుకొని ఉదయం 9 గంటలకు మార్కెట్ యార్డు కార్యాలయమునకు హాజరు కావలసిందిగా ఆమె కోరారు.

కనిగిరి ఎస్సైగా త్యాగరాజు బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి నూతన ఎస్సైగా తిరివీధి త్యాగరాజు ఆదివారం బాధ్యతల స్వీకరించారు. ఈయన ఒంగోలు విఆర్ నుంచి ఎన్నికల బదిలీలో భాగంగా కనిగిరి వచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను సత్వరమే పరిష్కరిస్తానని అన్నారు.

ఆర్టీసీ బస్సు డ్రైవర్‌పై దాడి

విశాలాంధ్ర-చీమకుర్తి : ఆర్టీసీ బస్సు డ్రైవర్‌పై ఇద్దరు వ్యక్తులు దాడి చేశారు. వివరాల్లోకి వెళితే శనివారం రాత్రి 7 గంటల సమయములో చంద్రపాడు గ్రామం నుండి ఒంగోలు వెళ్తున్న ఏపీ 27 యుబి 4444 నంబర్ గల ఆర్టీసీ బస్సు సైడ్ ఇవ్వలేదని మోటార్ సైకిల్ పై వచ్చిన ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు నాయుడుపాలెం రోడ్ వద్ద బస్సుని అడ్డగించి డ్రైవర్ ఆవుల సురేంద్రపై దాడి చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలియజేశారు.

100 మందికి వైద్యపరీక్షలు

విశాలాంధ్ర- టంగుటూరు: ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా స్ఫూర్తి స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో టంగుటూరులోని స్థానిక పోతుల చెంచయ్య వెస్ట్‌కాలనీలో ఆదివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. 100 మందికి వైద్యపరీక్షలు చేశారు. ఉచితంగా మందులు పంపిణీచేశారు. రాష్ట్రపతి అవార్డుగ్రహీత మాదాసి వెంకయ్య మాట్లాడుతూ, క్యాన్సర్‌పై అవగాహన కలిగి ఉండాలన్నారు. దుగ్గిరాల సునీల్, నత్తల బుజ్జి, బొడ్డు శ్రీను, చంద్ర, వెంకటరావు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కలిసి పనిచేస్తే అభివృద్ధి సాధ్యం: ఎంపీపీ

విశాలాంధ్ర-తాళ్లూరు : అధికారులు, ప్రజాప్రతినిధులు కలసి పనిచేస్తే చక్కని అభివృద్ధి సాధ్యం అవుతుందని ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు అన్నారు. మండల కేంద్రమైన తాళ్లూరులోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో ఆదివారం ఆయన అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధికారుల సమన్వయంతోనే ఇప్పటివరకు అన్ని పనులు సజావుగా నిర్వహించామని ఇకపై వారి అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. మండలంలో ప్రజాప్రతినిధులు ప్రస్తావించిన సమస్యలను వెంటనే పరిష్కరించడానికి అధికారులు ప్రయత్నించాలని ఆయన తెలిపారు. ఇప్పుడు ఎన్నికల సమయం ఆసన్నమైనదని ప్రజల సమస్యలపై ఇబ్బంది పడకుండా వాటిని వెంటనే పరిష్కరించడానికి అధికారులు ప్రయత్నించాలని కోరారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పనులు రైతులకు ఉపయోగపడేలా ఉండే విధంగా చూడాలని ఆయన తెలిపారు. ఎక్కడా గ్రామాలలో విద్యుత్ సమస్య లేకుండా ఆ శాఖ అధికారులు ప్రయత్నించాలని తెలిపారు. వేసవికాలంలో ఎక్కడ నీటి సమస్య లేకుండా చూడాలని, ఆరోగ్యశాఖ అధికారులు కూడా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని సూచించారు. సమావేశాలు చక్కగా నిర్వహించడానికి కృషి చేసిన అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా విఠలాపురం సర్పంచ్ మారం ఇంద్రసేనారెడ్డి, మల్కాపురం సర్పంచ్ ఎస్కె కాలేశావలి, బొద్ది కూరపాడు సర్పంచ్ మందా శాంసన్, మన్నేపల్లి సర్పంచ్ మంచాల వెంకటేశ్వర రెడ్డి, ఎంపీటీసీ వెంకట్రామిరెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఐ వెంకటేశ్వర్ రెడ్డి, మంచాల ప్రియాంక నాగార్జున రెడ్డి, తదితర సభ్యులు గ్రామాలలో నెలకొన్న త్రాగునీటి సమస్య, విద్యుత్ సమస్య, గృహ నిర్మాణ సమస్యలపై సభలో ప్రస్తావించారు. వాటిని వెంటనే పరిష్కరిస్తామని ఆయా శాఖల అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మారం వెంకటరెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఐ వెంకటేశ్వర రెడ్డి, మంచాల ప్రియాంక నాగార్జున రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు ఎస్.కె కరిముల్లా, ఎంపీడీవో కే యుగ కీర్తి, సిడిపిఓ భారతి ,ఏవో బి ప్రసాదరావు, ఎంఈఓ జి సుబ్బయ్య, పశుసంవర్ధక శాఖ వైద్యాధికారి డాక్టర్ రాంబాబు, విద్యుత్ శక్తి ఏ ఈ బ్రహ్మం, వైద్యాధికారులు డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, డాక్టర్ రాజేష్ యాదవ్, ఆర్డబ్ల్యుఎస్ ఏఈ వాలి, గృహ నిర్మాణ శాఖ ఏఈ మనోహర్, ఈఓఆర్డి కే జి ఎస్ రాజు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు, గ్రామ కార్యదర్శులు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు

గ్రామ సమస్యలు తెలుపుతున్న సభ్యులు

విజేత విద్యార్థులు విశ్వవిజేతలుగా నిలవాలి

విశాలాంధ్ర-కనిగిరి : విజేత కళాశాలలో చదివే ఇంటర్మీడియట్ విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించి విశ్వ విజేతలుగా నిలవాలని మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫూర్ అన్నారు. ఆదివారం పవిత్ర కన్వెన్షన్ హాల్లో విజేత కళాశాల తొమ్మిదవ వార్షికోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. కళాశాల యాజమాన్యం పసుపులేటి అరుణోదర్, శ్రీరాములు మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలుగా ఐఐటి, నీట్‌లో విజయాలను సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు అందించారు. అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ విజేత కళాశాలలో నాణ్యమైన విద్యకు చిరునామాగా నిలిచిందన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పసుపులేటి దీప, ఇస్కాన్ ఇంటర్నేషనల్ సేవా సంస్థ సభ్యులు గుత్తి శ్రీధర్, వైసీపీ నాయకులు దంతులూరి కరుణాకర్, ఎస్ ఎం రసూల్ మానవతా సేవా సంస్థ సభ్యులు సోమిశెట్టి శ్రీనివాసులు, వాగి చర్ల వెంకటేశ్వర్లు, కనమర్లపూడి లక్ష్మీ మోహన్, బొట్టు శ్రీనివాసులు, ప్రైవేట్ పాఠశాలల కరెస్పాండెంట్లు చిట్టబత్తుని కోటిరెడ్డి, డి.ఎన్.రెడ్డి మోహన్ రావు, ముక్కు వెంకటేశ్వర రెడ్డి, గోమతి ప్రసాద్ రెడ్డి పాల్గొని ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో మెరుగైన విజయాలు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి దేవస్థాన నూతన కమిటీ ఏర్పాటు

విశాలాంధ్ర-పర్చూరు: శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థాన అభివృద్ధి కమిటీకి ఆదివారం ఆర్య వైశ్యులు సమావేశం నిర్వహించి నూతనంగా కమిటీతోపాటు మహిళా కమిటీని ఏర్పాటు చేశారు. దేవస్థాన కమిటీ అధ్యక్షులుగా శ్రీరాం వెంకటసుబ్బారావు, ఉపాధ్యక్షులుగా పోలిశెట్టి గురుబాబు, పల్లపోతు రాఘవయ్య, కార్యదర్శులుగా నంబూరి వెంకటరమణ, లింగమల్లు వెంకటేశ్వర్లు, సంయుక్త కార్యదర్శులుగా బాపనపల్లి అవినాష్, తమ్మన శివశంకరరావు, గణాంక ప్రతినిధిగా కొత్తూరి కనకదుర్గారావు ఉన్నారు. మహిళా కమిటీ ప్రతినిధులుగా గోపు అనుసూర్యమ్మ, శ్రీరాం కనకదుర్గ, కొల్లా శ్యామలాదేవి, శిఖకొల్లి రాజ్య లక్ష్మీకుమారి, అర్వపల్లి సునీత, మామిడిపాక ఝాన్సీ, మామిడిపాక సువర్చలదేవి ఉన్నారు. నూతన కమిటీ ప్రతినిధులకు ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు అభినందనలు తెలిపారు. కమిటీ ప్రతినిధులు ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమంలో మామడిపాక హరిప్రసాద్, బాపనపల్లి భాస్కరరావు, పాటోలు వెంకన్న, కొత్తూరి వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

మహిళలకు కుట్టు శిక్షణా కేంద్రం

విశాలాంధ్ర-కనిగిరి : జననీ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇన్చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న కుట్టు శిక్షణ కేంద్రంను డాక్టర్ ముక్కు కవిత ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలకు ఉపాధి కల్పించేందుకు ఈ కుట్టు శిక్షణా కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కవితను తెలుగు మహిళలు సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఊహశ్రీ ,తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు కరణం అరుణ, బొగ్గరపు శ్రీలత, షేక్ జహీరా బేగం, షేక్ వాజీదా, పార్వతి, తులసి, నారాయనమ్మ, దొరసాని, కరిమున్నీసా, వెంకట లక్ష్మీ, అమ్ములు, సల్మా ఫాతిమా, సుధ, దుర్గ, ధన లక్ష్మీ, రవణ తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులకు నిత్యావసరాలు పంపిణీ

విశాలాంధ్ర-పుల్లలచెరువు : మండలంలోని కొమరోలు, ఎంద్రపల్లి చెంచుగూడెంలలో చెంచు గిరిజనులకు గూంజ్ సేవా సంస్థ సహకారంతో గోల్డ్ ఇండియా వాలంటరీ ఆర్గనైజేషన్ శనివారం నిత్యావసరాలు పంపిణీ చేసింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ రవీంద్ర సూపర్ స్పెషాలిటీ హాస్పటల్, వైద్యాధికారి డాక్టర్ మన్నే రవీంద్ర హాజరయ్యారు. ఈ సందర్భంగా క్లాత్ ఫర్ కిట్స్‌ను చెంచు గిరిజనులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రవీంద్ర మాట్లాడుతూ సమాజంలో ఎన్నో రకాల మోసాలు జరుగుతున్నాయని, ఏ మోసాలు తెలియని అమాయక ప్రజలు చెంచు గిరిజనులని అన్నారు. మారుతున్న సమాజానికి అనుగుణంగా చెంచు గిరిజనుల్లో ఇంకా మార్పు రావాల్సి ఉందన్నారు. ఫ్రెండ్ ఇన్ నీడ్ సొసైటీ డైరెక్టర్ డాక్టర్ బాలు వేసేపోగు మాట్లాడుతూ గిరిజనులకు ఎల్లప్పుడూ మా సంస్థ తరపున తగిన సహకారం ఉంటుందన్నారు. మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని నా దృష్టికి వచ్చినందున తప్పకుండా తాగునీటి బోరు వేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. లాంప్ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ ఇల్లూరి ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ గూంజ్ సంస్థ వారు స్థానికంగా ఉండే స్వచ్ఛంద సేవా సంస్థల సహకారంతో సేవా కార్యక్రమాలు చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. సోషల్ వర్కర్ కె వి కృష్ణ గౌడ్ మాట్లాడుతూ డాక్టర్ మన్నే రవీంద్ర సేవలు ఈ ప్రాంతానికి సుపరిచితమని, ఎంతోమందికి వైద్య సేవలు అందించి ప్రాణదాతగా మారారన్నారు. కొమరోలు చెంచుగూడెంలో 90 మందికి, ఎంద్రపల్లి చెంచు గూడెంలో 30 మందికి, కిట్లను పంపిణీ చేయడం జరిగింది. ఎంద్రపల్లి చెంచుగూడెంలో గూడానికి ఆనుకొని ఉన్న మురుగు కాలువను స్థానికులు వారంతకు వారు శుభ్రం చేసుకున్నారు. ఈ కార్యక్రమం వినూత్న పద్ధతిలో జరిగింది. కిట్లను ఉచితంగా తీసుకునే కంటే తమ కాలనీకి ఉపయోగపడే పని చేసి మీ వద్ద నుండి కిట్లను తీసుకుంటామని స్థానికులు చెప్పి తమకు కావలసిన పనిని చేసుకున్నారు. ఎంద్రపల్లి చెంచు కాలనీలో మంచినీళ్ల ట్యాంకు పరిసరాలను పరిశుభ్రం చేశారు. పక్కనే ఉన్న ఎలిమెంటరీ స్కూలు ఆవరణను పూర్తిస్థాయిలో బాగు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మన్నే రవీంద్రను ఇల్లూరి ప్రేమ్ కుమార్, డాక్టర్ బాలు శాలువా, పూలదండలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గోల్డ్ ఇండియా వాలంటరీ ఆర్గనైజేషన్ డైరెక్టర్ జీపి వెంకటేశ్వర్లు, ఫ్రెండ్ ఇన్ నీడ్ సొసైటీ ప్రతినిధి భరత్ కుమార్, గోల్డ్ ఇండియా వాలంటరీ ఆర్గనైజేషన్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ పులిచెర్ల గురవయ్య, తదితరులు పాల్గొని మాట్లాడారు.

కూలిన మూడంతస్తుల భవనం

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : ఆదివారం తెల్లవారుజామున మూడంతస్తుల భవనం, వాసవి లాడ్జ్ కుప్పకూలి పోయిన సంఘటన మండల కేంద్రమైన దోర్నాల్లోని శ్రీశైలం రోడ్‌లో చోటు చేసుకుంది. అందిన సమాచారం కొరకు పరుచూరి సుబ్బారావుకు చెందిన మూడంతస్తుల లాడ్జి, పక్కన అన్న పునాదులు తీస్తుండగా ఒక్కసారిగా ఆ భవనం కుప్పకూలిపోవడం జరిగింది. ప్రాణ నష్టం జరగ లేదు, ఆస్తి నష్టం సంభవించింది, పెద్ద దోర్నాల్లో మొదటి సారిగా ఈ వింత జరగడంతో, జనాలు ఉదయాన్నే తండోప తండాలుగా వచ్చి ఆ బిల్డింగ్ పరిశీలించారు.

సీఎం సహాయనిధి పేదలకు వరం

విశాలాంధ్ర - రేపల్లె : పేద ప్రజల ఆరోగ్య అవసరాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో ఉపయోగపడుతుందని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ రావు అన్నారు. ఆదివారం తన స్వగృహంలోని కార్యాలయంలో బాధితులకు సీఎం సహాయనిధి చెక్కులు అందజేశారు. చెరుకుపల్లి మండలం ఆరుంబాక గ్రామపంచాయతీ యేమినేనివారిపాలెంకు చెందిన దాసరి శ్రీనివాసరావు అనారోగ్యరీత్యా కాలు శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 2.5 లక్షల చెక్కును, రేపల్లె మండలం లంకెవాని దిబ్బ గ్రామానికి చెందిన కొక్కిలిగడ్డ యాకోబు రాజేష్‌కు కరెంటు షాక్ వలన గాయపడిన చేతి శస్త్ర చికిత్స కోసం రూ. 2.5 లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే సంక్షేమ పాలన అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రికి అండగా ఉండాలని కోరారు.

నీటి సమస్యపై సభ్యుల నిలదీత

విశాలాంధ్ర-కొనకనమిట్ల : గ్రామాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని ఆ సమస్య పరిష్కరించడంలో అధికారులు అలసత్వం వహిస్తున్నారని మండల పరిషత్ ఉపాధ్యక్షుడు మెట్టు వెంకటరెడ్డి, వద్దిమడుగు సర్పంచి సిద్దవరం ఎంపీటీసీ అధికారులను నిలదీశారు. ఆదివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ మురళీకృష్ణ అధ్యక్షతన జరిగిన కొనకనమిట్ల మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వేసవి రాకముందే గ్రామాల్లో నీటి సమస్య తీవ్రతగా ఉందని ట్యాంకర్ల ద్వారా అయినా నీటి సరఫరా చేసి నీటి సమస్యను పరిష్కరించాలని సభ్యులు డిమాండ్ చేశారు. అధికారులు పూర్తి సమాచారం లేకుండా సమావేశాలకు హాజరు కావటం ఏమిటని ఏపీఓపై మెట్టు వెంకట్ రెడ్డి ధ్వజమెత్తారు. సమావేశాలు హాజరుకాని అధికారులపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అధికారులు ముందస్తుగా సభ్యులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నారాయణస్వామి వ్యవసాయ అధికారిని ప్రసన్న రంగ లక్ష్మి ఎంఈఓ ఎస్ కే దాంగే షరీఫ్ ఏపీఓ బుల్లెన్నారావు వైద్య అధికారి రవీంద్ర పశువైద్యాధికారిని అమూల్య వైయస్సార్ కమ్యూనిటీ కోఆర్డినేటర్ వేల్పుల ఎజ్రా తదితర శాఖల అధికారులు వారి శాఖలపై సమీక్షించారు. ఎంపీటీసీ సభ్యులు సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్స్ ఆరోగ్య సదస్సు విజయవంతం

విశాలాంధ్ర - చీరాల : 60 సంవత్సరాలు నిండిన వయో వృద్ధులు, వైద్యులు సూచించిన విధంగా విధిగా పరీక్షలు చేయించుకొని వ్యాధుల నుండి ఉపశమనం పొందాలని ప్రముఖ రేడియాలజిస్ట్ డాక్టర్ శ్రీకాంత్ అన్నారు. ఆదివారం సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీనియర్ సిటిజన్స్ కార్యాలయంలో ఆరోగ్య సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ వృద్ధులకు షుగర్,కీళ్ల నొప్పులు, గుండెపోటు, మలబద్ధకం వంటి వ్యాధులకు క్రమం తప్పకుండా మందులు వాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ అధ్యక్షులు గాదె హరిహరరావు, గందురి వీర బ్రహ్మం, సింహాద్రి ఎలామంద రెడ్డి, కోటేశ్వరరావు, నాగేశ్వరరావు, మునిరుల్లాఖాన్, జగన్మోహనరావు, రవీంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర - బాపట్ల : పట్టణం లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రక్కన ఉన్న టౌన్ హాల్‌లో వేగేశన ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో రమేష్ హాస్పి టల్ వారి సౌజ న్యంతో ఆది వారం ఉచిత మెగా వైద్యశిబి రాన్ని ఏర్పాటు చేశారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరంలో 2,285 మందికి వైద్య సేవలు చేసి మందులు అందజేశారు. ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ నిరుపేదల ఆరోగ్యానికి ఉచిత మెగా వైద్య శిబిరాలు దోహద పడతాయన్నారు.ఈ శిబిరంలో గుండె వైద్య నిపుణులు ఎల్.రామారావు,నరములు,వెన్నెముక శస్త్ర చికిత్స వైద్య నిపుణులు డాక్టర్ అరుణ్ కుమార్,స్త్రీల ప్రసూతి (గైనకాల జిస్ట్) వైద్య నిపుణులు డాక్టర్ భాను తేజ, ఊపిరితిత్తులు, శ్వాసకోశ వైద్య నిపుణులు డాక్టర్ బాల భాస్కర్‌రావు,బిపి, షుగర్ జనరల్ వైద్యనిపుణులు డాక్టర్ సుభ,గ్యాస్,లివర్ సమ స్యల వైద్యనిపుణులు డాక్టర్ లోకేష్, వైరస్ వ్యాధులకు సంబం ధించిన వైద్యనిపుణులు డాక్టర్ నిరేన్ పాల్గొని ఉచిత వైద్య సేవలు అందించారు. ఈ శిబిరంలో ఈసీజీ, షుగర్ టెస్ట్, పియఫ్‌టీ పరీక్షలు ఉచితంగా చేసినట్లు తెలిపారు. ప్రజలకు కావాల్సిన సదుపాయాలు వేగేశన ఫౌండేషన్ ఆధ్వర్యంలో సమకూర్చారు.

జనసేనలోకి పూండ్ల ఎస్సీ కాలనీవాసులు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : మండలంలోని పూండ్ల గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన చింతపల్లి చిరంజీవి తన అనుచరులతో ఆదివారం జనసేన కన్వీనర్ నామన వెంకట శివన్నారా యణ ఆధ్వర్యంలో పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా శివన్నారాయణ మట్లాడుతూ జనసేన పార్టీ బలోపేతం చేయడానికి నియోజకవర్గస్థాయిలో అనునిత్యం పోరాడుతూనే ఉంటామన్నారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గంలో మరింత మందిని పార్టీలోకి ఆహ్వానిస్తున్నట్లు శివన్నారాయణ తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం అధికార ప్రతినిధి ఇమ్మడిశెట్టి మురళీకృష్ణ,కాపు సంక్షేమ సేన జిల్లా అధ్యక్షులు మాదసాని బాలాజీ,ఆరమల్ల సుజిత్, గోగన ఆదిశేషు, కాటూరి రత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్సైని కలిసిన కీసరి



విశాలాంధ్ర-దర్శి : దర్శి నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన జి.శివన్నారాయ ణని ఆదివారం ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి కీసరి శ్రీనివాస్‌రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మెల్యే ఏలూరి గెలుపు ఆపడం అసాధ్యం

విశాలాంధ్ర- పర్చూరు : ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు విజయాన్ని ఆపటం అసాధ్యమని ఎస్టీ సెల్ బాపట్ల పార్లమెంటరీ అధ్యక్షులు తిరుమల శెట్టి శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆదివారం మీడియా సమావేశంలో ఆయన మాట్లా డుతూ ఏలూరిని దెబ్బ తీసి పార్టీని విచ్ఛిన్నం చేయాలనే కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. వైసిపి ఎన్ని కుట్రలు చేసిన ఏలూరి గెలుపును ఆపడం సాధ్యం కాదని, ఏలూరిదే విజయమని తెలిపారు. పర్చూ రు తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుపై, టిడిపి నాయకులపై అక్రమకేసులు, అరెస్టులను ఖండించారు. కొద్ది రోజుల క్రితం కర్రలు, కారం ప్యాకెట్లతో వైసిపి గూండాలు మైనింగ్ అధికారులతో కలిసి మార్టూరు గ్రానైట్ పరిశ్రమలలో తనిఖీలకు వచ్చారని దానిని అడ్డుకొని ప్రశ్నించిన ఎమ్మెల్యే ఏలూరితో పాటు టిడిపి నాయ కులు, ఫ్యాక్టరీ యజమానులపై అక్రమ కేసులు బనాయించి అరెస్ట్ చేయటం వైసిపి ప్రభుత్వం అక్రమా లకు నిదర్శనం అన్నారు. వైసిపి నేతల కనుసన్నల్లోనే అవినీతి రాజ్యమేలుతుందన్నారు. పార్లమెంట్ ఎస్టీ సెల్ మీడియా కోఆర్డినేటర్ ఇండ్ల శ్రీనివాసరావు,మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు పాలపర్తి శ్రీను, పొన్నరుసు వెంకటేశ్వర్లు ,నాయకులు లింగేశ్వర రావు, చెంచమ్మ, పేరం శోభన్, పెరం శ్రీను, పొట్లూరి శ్రీను, కోటి, బాబు, నాగేశ్వరమ్మ, పోతురాజు, పూసూరి ఆంజనేయులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ ప్రతిభ విద్యాసంస్థల వార్షికోత్సవం

విశాలాంధ్ర-ఒంగోలు : శ్రీ ప్రతిభ విద్యాసంస్థల 42 వార్షికోత్సవం విద్యా సంస్థల ఆవరణలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా ఇంటర్మీడియట్ బోర్డు ఆర్జెడి వివి సుబ్బారావు, డాక్టర్ లావు రాంబాబు, ఎయిమ్స్ హాస్పటల్ వైద్యులు డాక్టర్ రామలింగేశ్వరరావు, వెంకటరమణ నర్సింగ్ హోమ్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ సుబ్రహ్మణ్యేశ్వర, డాక్టర్ జీవన్, అడ్వకేట్ పంగులూరి గోవిందయ్య, అడిషనల్ ఎస్పీ సాయిబాబు, వ్యక్తిగత వికాసం శిక్షకులు రవికుమార్, క్విస్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కళ్యాణ చక్రవర్తి, శ్రీ ప్రతిభ విద్యాసంస్థల చైర్మన్ నల్లూరు వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ నల్లూరి సీతారామాంజనేయులు, సీఈవో నల్లూరి జయప్రకాష్ నారాయణ తదితరులు హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలతో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో రవికుమార్ మాట్లాడుతూ విద్యయొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఎంతో మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దిన సంస్థ శ్రీ ప్రతిభ విద్యాసంస్థలు అని పేర్కొన్నారు. సూర్య కళ్యాణ చక్రవర్తి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని ఎంతో కష్టపడి చేదించాలన్నారు. ఇంటర్మీడియట్ బోర్డు ఆర్జెడి వివి సుబ్బారావు మాట్లాడుతూ 42 సంవత్సరాలుగా శ్రీ ప్రతిభ విద్యాసంస్థలురాష్ట్రస్థాయి ర్యాంకులతో పాటు, ఉత్తమమైన మార్కులు సాధించి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచిందన్నారు. వచ్చే పరీక్షల్లో విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని కోరారు. శ్రీ ప్రతిభ విద్యాసంస్థల చైర్మన్ నల్లూరు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తమ విద్యాసంస్థల ద్వారాకేవలం ఇంటర్మీడియట్, పదో తరగతి విద్యార్థి కే కాకుండా జేఈఈ మెయిన్స్, బీటెక్ ప్రవేశ పరీక్షలకు ప్రత్యేకంగా శిక్షణ ఇస్తున్నామన్నారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో నాగరాజు, తిరుపతయ్య, అధ్యాపక అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

ఫోటో 04 ఎంఆర్‌కె 28,29 :

ఆశీర్వదించండి.. అభివృద్ధికి కృషి చేస్తా: దద్దాల

విశాలాంధ్ర-పామూరు : ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు కనిగిరి ఇన్చార్జి బాధ్యతలు స్వీకరిం చానని, మీ అందరి ఆశీర్వాదంతో నియోజకవర్గ అభివృ ద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని వైసీపీ ఇన్చార్జ్ దద్దాల నారాయణ అన్నారు. ఆదివారం స్థానిక అనిల్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో దద్దాల నారాయణ పరిచయ కార్య క్రమం కల్లూరి రామిరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సంద ర్భంగా కనిగిరి వైసీపీ ఇంచార్జ్ నారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ, అభివృద్ధి పథకాలతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలన సుభిక్షంగా సాగుతున్నదన్నారు. రాష్ట్ర అభివృద్ధితో పాటు ఇప్పుడు అమలు జరుగుతున్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే 2024 ఎన్నికల్లో మరోసారి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదన్నారు. 1994 ఎన్నికల్లో శాసనసభ్యులు బుర్ర మధుసూదన్ యాదవ్ కు ఎలా పనిచేసి భారీ మెజార్టీ ఇచ్చారో అదేవిధంగా సహాయ సహకారాలు అందించి నా విజయానికి కృషి చేయాలని నాయకులు, కార్యకర్తలను ఆయన కోరారు. సమావేశంలో వైసీపీ మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్‌రెడ్డి, వైసీపీ మండల యువజన అధ్యక్షులు పట్టణ ఉప సర్పంచ్ యాదాల వెంకట సాయి కిరణ్, పిడిసిసి బ్యాంక్ చైర్మన్ వై ఎమ్ ప్రసాద్ రెడ్డి (బన్నీ), వెలిగండ్ల, కనిగిరి జడ్పిటిసిలు గుంటక తిరుపతి రెడ్డి, మడతల కస్తూరిరెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ షేక్ చాంద్ బాషా, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, మాజీ జెడ్పిటిసి మెడబలిమి గురవయ్య, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ కాజా నాయబ్ రసూల్, మండలంలోని పలు గ్రామాల సర్పంచులు, ఎంపిటీసీలు, గృహ సారథులు పాల్గొన్నారు.

సీఐ,ఎస్ఐలకు సన్మానం

విశాలాంధ్ర-కొనకనమిట్ల : పొదిలి సీఐ మల్లికార్జున రావు ఎస్సై బ్రహ్మనాయుడులను కొనకనమిట్ల పోలీస్ స్టేషన్లో ఆదివారం మండల జడ్పిటిసి సభ్యుడు ఏడుకొండలు రేగడిపల్లి సొసైటీ అధ్యక్షులు కాముసాని వెంకటేశ్వర రెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా శాలువా కప్పి ఘనంగా సన్మానించారు వీరితోపాటు పాతపాడు సర్పంచి దొంతిరెడ్డి చిన్నరామిరెడ్డి తదితరులు ఉన్నారు.

వైసీపీ నాయకులతో రాఘవరెడ్డి

విశాలాంధ్ర-సీఎస్‌పురం : ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి కుమారుడు మాగుంట రాఘవరెడ్డి జిల్లాలోని ప్రసిద్ధి పుణ్యక్షేత్రం, పర్యాటక కేంద్రమైన భైరవకోనను సందర్శించిన అనంతరం మార్గ మధ్యలో మండల కేంద్రమైన సీఎస్‌పురంలోని బస్టాండ్ సెంటర్‌లో కొద్దిసేపు ఆగి వైసీపీ నాయకులతో కొద్దిసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు యువత ఆయనతో కరచాలనం చేస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశాలాంధ్రతో మాట్లాడుతూ ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా మీరు పోటీ చేస్తున్నారా అని అడగ్గా మాగుంట రాఘవరెడ్డి చిరునవ్వుతో సమాధానం ఇస్తూ చూద్దాం. మన టైం బాగుంటే పోటీ చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో సీఎస్‌పురం మాజీ ఎంపీపీ బి వెంకటయ్య, జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి పాలకొల్లు వెంకటేశ్వరరెడ్డి, కనిగిరి యువత వైసీపీ నాయకులు రమణయ్య, మేకల బాలు, బొట్ల చిరంజీవి, బోయన లక్ష్మయ్య, గోగులపల్లి మాజీ సర్పంచి వెంకటేశ్వర్లు, సంగిశెట్టి వాసు, సంగిశెట్టి మధు, పులి శేఖర్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ జెండాల ఆవిష్కరణ

విశాలాంధ్ర-ఒంగోలు: బీజేపీ ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగ య్యయాదవ్ ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురంధేశ్వరి పిలుపు మేరకు ఒంగోలు అసెంబ్లీ పరిధిలోని ఒంగోలులో శాశ్వత ప్రాతిపదికన ఏర్పాటు చేసిన 10 జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ర్యాలీకి నాయకత్వం వహించిన యోగయ్యయాదవ్ మాట్లా డుతూ బిజెపి జెండాలను ఆవిష్కరించడం చాలా సంతో షంగా ఉన్నదన్నారు. రాష్ట్రంలో బిజెపి కి పట్టం కట్టి కుల.కుటుంబ పార్టీలను ప్రజలు భూస్థాపితం చేయటా నికి సిద్దరా ఉన్నారని తెలిపారు. శివారెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బిజెపి గాలి వీస్తున్నదని వచ్చే ఎన్నికలలో బిజెపి నాలుగు వందల సీట్లు గెలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శులు నాగేశ్వరరావు, శివాజీ యాదవ్, ఒంగోలు పార్లమెంట్ కన్వీనర్ సెగ్గెం శ్రీనివాసరావు, తోగంటి శ్రీనివాసరావు, రాయపాటి అజయ్,పువ్వాడ దామోదర్,మూడవ మండల అధ్యక్షులు గుఱ్ఱం రంగనాథ్,సీతారామయ్య. కాటా రాధా కృష్ణ మూర్తి, కొఠారి సుధాకర యాదవ్, దని శెట్టి నాగేశ్వరరావు రాము, ఉమ్మిడి శెట్టి నాగేశ్వరరావు. పేట్లూరి ప్రసాదరావు,మధు యాదవ్,మిరియం శ్రీనివాసరావు యాదవ్ ,గుర్రం సత్యనారాయణ, ఆంజనేయులు, తిరుమల, రవికుమార్. పూని విష్ణు యాదవ్. పొదమేకల చిరంజీవి యాదవ్, శ్రీనివాసరావు యాదవ్, నాగేశ్వరరావు యాదవ్, నాగేశ్వరరావు, రాజు యాదవ్, వాసు యాదవ్,వెంకటేశ్వర్లు,శ్రీనివాసరావు, ఇంకా అనేక మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

రెండు బస్సులు ఢీ.. తప్పిన ప్రమాదం



విశాలాంధ్ర-తర్లుపాడు : గిద్దలూరు,ఒంగోలు జాతీయ రహదారిపై రెండు ఆర్టీసీ బస్సులు ఢీకొని తృటిలో తప్పిన ఘోర రోడ్డు ప్రమాదం సంఘటన తర్లుపాడు మండలం లోని తాడివారి పల్లి సమీపాన ఆదివారం ఉదయం జరి గింది. ఈ సమాచారం తెలుసుకున్న ఎస్సై వేముల సుధా కర్ సిబ్బందితో సంఘటన స్థలానికి హుటాహుటిన చేరుకు న్నారు. ఈ కథనంపై ఎస్సై సమాచారం మేరకు గిద్దలూరు డిపో నుండి ఒంగోలుకు వెళ్తున్న ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ మరియు ఒంగోలు నుండి గిద్దలూరు వైపు జాతీయ రోడ్డుపై వెళ్తున్న రెండు ఆర్టీసీ ఎక్స్ ప్రెస్‌లు ఎదురెదురుగా ప్రయాణిస్తున్న క్రమంలో ఓవర్టేక్ చేసి అధిక స్పీడ్‌తో డ్రైవర్లు నడుపుతుండగా ఢీ కొనడం జరిగింది. దీంతో వెంటనే అప్రమత్తమే డ్రైవర్లు జాగరూకత వహించడంతో ఘోర ప్రమాదం తప్పిందన్నారు. బస్సులలోని ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదం సంభవించలేదు. అందరూ సురక్షితంగా ఉన్నారు. ఎస్సై వేముల సుధాకర్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఐటా జిల్లా నూతన కార్యవర్గం

విశాలాంధ్ర-మార్కాపురం : ఆల్ ఇండియా ఐడియల్ టీచర్స్ అసోసియేషన్ (ఐటా) యొక్క ప్రకాశం జిల్లా కార్య వర్గ సమావేశము స్థానిక మార్కాపురం ప్రెస్ క్లబ్ నందు ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా "ఐటా" రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ రజాఖ్, జాతీయ కార్యదర్శి షాకీర్ హుస్సేన్ విచ్చేయడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఐటా జాతీయ కార్యదర్శి షాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ భారతదేశంలో ఏకైక జాతీయ ఉపాధ్యాయ సంఘము 'ఐటా' అని,ఉపాధ్యాయుల హక్కుల కోసం పోరాటమే కాకుండ వారి బాధ్యతలను కూడా ఐటా తెలియచేస్తుందని, భావి భారత పౌరులను తీర్చిదిద్ది ఉపాధ్యాయుల నడవడిక సమాజానికి ఆదర్శంగా ఉండాలని తెలియజేశారు. జిల్లా నలు మూలల నుండి వచ్చిన 'ఐటా' సభ్యులు ఏకగ్రీవంగా నూతన ప్రకాశం జిల్లా అధ్యక్షులుగా పటాన్ ముర్తుజా అలీఖాన్,జిల్లా ఉపాధ్యక్షులుగా షేక్ మొహమ్మద్ రఫీ,జనరల్ సెక్రటరీ ఆసిఫ్ ఖాన్,జాయింట్ సెక్రటరీ షేక్ రఫీ,కోశాధికారిగా అబ్దుల్ గఫార్‌లను ఎన్నుకోవడం జరిగింది.

గూడూరి ఎరిక్షన్ బాబును గెలిపిద్దాం

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : టిడిపి ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబును పార్టీలకతీతంగా భారీ మెజార్టీతో గెలిపిద్దామని అయినముక్కల క్రైస్ట్ చర్చ్ సంఘ కాపరి పాస్టర్ బుట్టి అగస్టీన్ పిలుపునిచ్చారు. ఎర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మరియు ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబును దాసరి కాలనీ క్రైస్ట్ చర్చ్ మందిరానికి ఆహ్వానించి, అపూర్వ సహోదరులు పాస్టర్ అగస్టిన్, క్రీస్తు సైన్యం చిల్డ్రన్స్ మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షులు పాస్టర్ బుట్టి పాల్ స్పర్జన్(దిలీప్ కుమార్) సంఘ పెద్దల ఆధ్వర్యంలో ఆదివారం ఆరాధన మహోత్సవంలో ఘనంగా సన్మానించారు. గూడూరు ఎరిక్షన్ బాబు ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలుస్తారని, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని భక్తిశ్రద్దలతో ప్రార్థించి, పాస్టర్ బుట్టి అగస్టీన్ క్రీస్తు నామములో ఆశీర్వదించారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే, దాసరి కాలనీలో సైడ్ కాలువలు నిర్మించి త్రాగునీటి వసతి కల్పించి, ఇల్లు లేని పేదలకు ఇల్లు నిర్మించాలని అభ్యర్థించారు. ఈ సందర్భముగా ఎర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్చార్ ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ టిడిపి తోనే అభివృద్ధి సాధ్యమని, వైకాపా ప్రభుత్వ పాలనలో నిర్లక్ష్యానికి గురైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలను టిడిపి అధికారంలోకి రాగానే వారిని అన్ని రంగాలలో ఆదుకొని సమస్యలు పరిష్కరించే బాధ్యత తీసుకుంటామని భరోసా ఇచ్చారు. పాస్టర్లు అభిమానముతో ముందుకొచ్చి తనను ఆశీర్వదించడం శుభ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో క్రైస్ట్ చర్చ్ పాస్టర్లు బుట్టి అగస్టిన్ ఈ కార్యక్రమంలో క్రైస్ట్ చర్చ్ పాస్టర్లు బుట్టి అగస్టిన్, బుట్టి పాల్ స్పర్జన్, సంఘ పెద్దలు, విశ్వాసులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

టీడీపీకి జైకొట్టిన మత్స్యకారులు



విశాలాంధ్ర - చీరాల రూరల్ : టీడీపీ నేత ధోని కనకరాజు నాయకత్వంలో వాడరేవుకు చెందిన మత్స్యకారులు టీడీపీ ఇంఛార్జి ఎం.ఎం కొండయ్య ఆధ్వర్యంలో ఆ పార్టీకి జైకొట్టారు. వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగుదేశం పరిపాలనలో మత్స్యకారులకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారని,బోట్లు,వలలు,ఇంజన్లు,ఐస్ బాక్సులు, దిక్సూచులు 75 శాతం సబ్సిడీతో ఇచ్చి ఆదుకున్నారన్నారు.వైకాపా పాలనలో 40 శాతం మాత్రమే ఇస్తున్నారన్నారు. చీరాలలో కొండయ్య విజయానికి కృషి చేస్తామన్నారు. కావూరివారిపాలెం, ఐక్య నగర్, విజయ నగర్ కాలనీలలో జరిగిన ఆత్మీయ సమావేశాలలో కొండయ్య పాల్గొన్నారు

బీజేపీ ప్రజావ్యతిరేక విధానాలను తరిమికొడదాం

16న సమ్మెను జయప్రదం చేద్దాం

విశాలాంధ్ర-కనిగిరి : బీజేపీ అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, కార్మికులు, కర్షకుల హక్కులను కాలరాస్తున్న క్రమంలో ఈ నెల 16న దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న సమ్మెను జయప్రదం చేయాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘాల జిల్లా అధ్యక్షులు సయ్యద్ యాసిన్ పిలుపునిచ్చారు. కని గిరి దర్శి చెంచయ్య భవన్‌లోని సీపీఐ కార్యాలయం లో ఆదివారం సన్నాహక సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా యాసిన్ మాట్లాడుతూ 2014లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోదీ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు పరచకుండా కార్మిక రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నదని అన్నారు. ఒక వైపున పెట్రోల్ డీజిల్, గ్యాస్, ధరలను విపరీతంగా పెంచేసి, ప్రజల నెత్తిన భారాలు వేయడమే కాక, వ్యవసాయ, పారిశ్రామిక రంగాలను నిర్వీర్యం చేసేందుకు కేంద్ర బిజెపి ప్రభుత్వం కుట్ర పన్నిందన్నారు. అందులో భాగంగానే దేశ సంప దను అంబానీ, అదానీ వంటి కార్పొరేట్ శక్తులకు కారు చౌకగా దోచిపెడుతుందని విమర్శించారు. మోడీ పరిపాలనలో కార్పొరేట్ కంపెనీలకు రాయితీలు కల్పించి రైతులు, వ్యవసాయ కార్మికులు, అసంఘటిత కార్మికుల హక్కులను కాల రాశారని ఆయన మండిపడ్డారు. వ్యవసాయ రంగా న్ని నిర్వీర్యం చేసేందుకే మూడు నల్ల చట్టాలు తీసుకువచ్చారని అన్నారు. అదేవిధంగా కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను, నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చారన్నారు. అంతేకాకుండా భారత రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ, ప్రశ్నించిన వారిపై కేసులు పెడుతున్నారని అన్నారు. నిరంకుశ పరిపాలన సాగిస్తున్న కేంద్ర బిజెపి, నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని దేశవ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు వ్యతిరేకిస్తున్నారని పేర్కొ న్నారు. బిజెపి ప్రభుత్వాన్ని గద్దించేందుకు అన్ని వర్గాల ప్రజలు ఏకం అవ్వాలని అన్నారు. స్వామి నాథన్ కమిటీ సిఫార్సుల మేరకు అన్ని పంటలకు 50 శాతం మద్దతు ధరల చట్టం చేయాలని, కేరళ రాష్ట్ర విధానాన్ని అమలు చేయాలని అన్నారు. రైతుల రుణాలు మాఫీ చేసేందుకు రుణ ఉపశమన చట్టాన్ని చేయాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఉపాధి హామీకి కేంద్ర బడ్జెట్లో 2 లక్షల కోట్లు కేటాయించాలన్నారు. ఉపాధి కూలీలకు 200 పని దినాలు పెంచి వేతనం 600 రూపాయలు ఇవ్వాలని అన్నారు. అదేవిధంగా ఆన్లైన్ మస్టర్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కరువు తుఫాన్ నష్టపరిహారాలను ఇన్పుట్ సబ్సిడీలను రైతులకు వెంటనే ఇవ్వాలని, రైతులందరికీ పంటల బీమా కల్పించాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులకూ నష్టపరిహారాలు బీమా సౌకర్యం కల్పించాలన్నారు.విద్యుత్ చట్ట సవరణ బిల్లును ఉపసంహరించి, స్మార్ట్ మీటర్ల బిగించే విధానాన్ని నిలుపుదల చేయాలన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జిపి రామారావు, ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు గుజ్జుల బాలిరెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పుట్టా సుబ్బారావు, ఏఐఎస్ఎఫ్ నేత సిహెచ్. పవన్‌కళ్యాణ్,ఇఫ్రాజ్,జి.సురేష్ పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో మహిళలకు పెద్దపీట

ఆసరా చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : రాష్ట్రంలో మహిళల ఆర్థిక అభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మహిళలకు పెద్దపీట వేస్తున్నారని ఎర్రగొండపాలెం నియోజకవర్గ సమన్వయకర్త తాడిపర్తి చంద్రశేఖర్ తెలిపారు. మండల కేంద్రమైన దోర్నాల్లోని స్థానిక శివసదనంలో ఆదివారం మండల కన్వీనర్ గంటా వెంకట రమణారెడ్డి ఆధ్వర్యంలో ఆసరా కార్యక్రమాన్ని నిర్వ హించారు. తొలుత ఎంపీపీ గుమ్మా పద్మజ, సర్పంచి చిత్తూరి హారిక జ్యోతి వెలిగించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న చంద్రశేఖర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ఇచ్చిన హామీల మేరకు డ్రాకువ మహిళల రుణమాఫీని, మహిళలకు పూర్తిస్థాయిలో నాలుగు విడతలుగా వైయస్సార్ ఆసరా పథకం ద్వారా రుణమాఫీ చేస్తానని తెలియజేశారు. అందులో భాగంగానే నాలుగో విడత వైయస్ ఆసరా కార్యక్రమాన్ని నిర్వహించారని తెలియజేశారు. ఆసరా కింద రాష్ట్రంలో సుమారు ఎనిమిది లక్షల డ్వాక్రా గ్రూపులకు సుమారు 85 వేల కోట్ల రూపాయలను రుణమాఫీని చేశారని వివరించారు.

దోర్నాల మండలంలో 573 స్వయం సహాయక సంఘాలకు, మూడు కోట్ల 10 లక్షల రూపాయల వైయస్ ఆసరా కింద అందాయి అని వివరించారు. గత ప్రభుత్వంలో చంద్రబాబునాయుడు మహిళ లకు మోసం చేశారని, మహిళలకు రుణమాఫీ చేస్తానని మాయమాటలు చెప్పి ఏమి చేయలేక పోయారని విమర్శించారు. రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి హయాంలో లక్షల సంఖ్యలో ఇంటి నిర్మాణాలు జరుగుతున్నాయని తెలిపారు. రూపా యి ఖర్చు లేకుండా ఇంటి నిర్మాణం, రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. గతంలో ఏ ప్రభుత్వం చేయలేదన్నారు. మహిళలకు మహిళల పేరు మీద ఉచిత రిజిస్ట్రేషన్లు చేయించిన ఘనత జగన్‌కే దక్కిందన్నారు. ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో లక్ష 85 వేల మంది లబ్ది పొందుతున్నారని అదే తెలియజేశారు. నియోజక వర్గ ఓటర్లు రెండు లక్షల ఐదువేలవేల మంది ఉండగా, 1,85,000 మంది లబ్ది పొందుతున్నారని వివరించారు. పార్టీలకతీతంగా అందరికీ సంక్షేమ పథకాలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కే దక్కిందన్నారు. లబ్ది అకౌంట్ లో పడుతున్నాయని తెలియజేశారు. నూటికి నూరు శాతం హామీలు అమలు చేశారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో కూడా మహిళలంతా వైయస్సార్సీపీకి అండగా నిలిచి ఎర్రగొండపాలెం నియోజకవర్గ గెలుపుకు సహకరించాలని తాడిపర్తి చంద్రశేఖర్ తెలియజేశారు. అనంతరం ముఖ్యమంత్రి సీఎం జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి మహిళలు పాలాభిషేకం చేశారు. మహిళలకు ఆసరా చెక్కును, బ్యాంకు కేజీ లింకు చెక్కులను అందజేశారు. మండల కన్వీనర్ గంట వెంకట రమణారెడ్డి, మాజీ జెడ్పిటిసి అమ్మిరెడ్డి రామిరెడ్డి, ఎంపీపీ గుమ్మా పద్మజ యల్లేష్, దోర్నాల సర్పంచ్ చిత్తూరు హారిక, ఉప సర్పంచ్ షేక్ రసూల్, గంటవానీ పల్లి సర్పంచ్ భర్త వెంకటేశ్వర రెడ్డి, ఎం ఎంపీపీ భర్త మరియు బీసీ సెల్ అధ్యక్షుడు గుమ్మ యల్లేష్,జడ్పిటిసి భర్త చంద్రకాంత్, మాజీ ఎంపీపీ జోగి వెంకట్ నారాయణ, బొమ్మలాపురం ఎంపీటీసీ భర్త పొందుగుల వెంకటేశ్వర్ రెడ్డి, చిన్న గుడిపాడు ఎంపీటీసీ, దొడ్డ రాజ కృష్ణ, బాబులాపురం ఎంపీటీసీ భర్త కిక్కురి నారాయణరెడ్డి, చిన్న దోర్నాల దూదేకుల సంఘం డైరెక్టర్ కాసింపిరా, చిన్నగుడిపాడు సర్పంచ్ వల్లపునేని పవన్ కుమార్, వెలుగు లక్ష్మారెడ్డి, ఏపిఎం దర్శనం పోలయ్య, సీసీ ఆశీర్వాదం ప్రసాదు, మరియు వెలుగు అధికారులు వెలుగు సిబ్బంది, డ్రాకువ మహిళలు, ఎంపీటీసీలు, సర్పంచులు, వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గిద్దలూరు అభివృద్ధికి మద్దతివ్వండి

హైదరాబాద్‌లో గిద్దలూరు వాసులతో ముత్తుముల

విశాలాంధ్ర-గిద్దలూరు : హైదరాబాద్ జంట నగరాల్లోని గిద్దలూరు నియోజకవర్గ వాసులతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో టీడీపీ గిద్దలూరు ఇంచార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీ, జనసేనల ఉమ్మడి అభ్యర్థి అయిన తనకు మద్దతు తెలియచేసి, ప్రతీ ఒక్కరూ తనకు ఓటు వేయాలని, గతంలో తాను గిద్దలూరు నియోజకవర్గంలో ఎంతో అభివృద్ధి చేశానని, రాబోయే ఎన్నికల్లో తనకు అండగా నిలిచి గిద్దలూరులో మరింత అభివృద్ధి జరిగేందుకు తోడ్పడాలని అభ్యర్థించారు. ఎన్నికల సమయంలో ప్రతీ ఒక్కరూ సైకిల్ గుర్తు పై ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో దామెర్ల పవన్ కుమార్ యాదవ్, ప్రవీణ్ కుమార్ యాదవ్, మారుతోట మహేష్, తమ్మిశెట్టి రామారావు, గిద్దలూరు నియోజకవర్గ వాసులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు గొట్టిపాటి పరామర్శ

విశాలాంధ్ర - బల్లికురవ : మండల పరిధిలోని నక్క బొక్కలపాడు గ్రామంలో ఆదివారం అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ పలు కుటుంబాలను పరామర్శించారు. దాసరి సుబ్బారావు అనారోగ్యంతో బాధపడుతుండటంతో వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. గుత్తా బైరెగయ్య మోకాలు శస్త్రచికిత్స చేయించుకోగా వారిని పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ధూళిపాళ్ల హనుమయ్య మోకాలి శస్త్రచికిత్స చేయించుకోగా వారిని పరామర్శించి ఆరోగ్య విషయమై వాకబు చేశారు. గొనుగుంట్ల వెంకటేశ్వర్లు అనారోగ్యం బారినపడడటంతో వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. అడిగొప్పుల వెంకటేశ్వర్లు అనారోగ్యంతో బాధపడుతుండటంతో వారిని పరామర్శించారు. చల్లగుండ్ల శ్రీనివాసరావు తొంటి ఆపరేషన్ చేయించుకోగా వారిని పరామర్శించారు. అనంతరం ఉపమాగులూరు గ్రామంలోని తిరుపతమ్మ దశదినకర్మకు హాజరై ఆమె చిత్రపటానికి పూల మాల వేసిన నివాళులర్పించారు. ఇజ్రాయిల్, గుంటుపల్లి ఎంపీటీసీ దూళిపాళ్ల శ్రావణి పున్నారావు, మండల తెలుగు యువత దూళిపాళ్ల హనుమంతరావు, మలినేని గోవిందరావు, పావులూరిఏడుకొండలు, గొట్టిపాటి శంకర్, దర్శి రామస్వామి, తన్నీరు వీరాంజనేయులు తదితరులు ఉన్నారు.

130 మందికి వైద్యసేవలు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : ఎన్.ఆర్.అండ్.పీ.ఎం హైస్కూల్ చీరాల వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మైదానంలో గుంటూరు కొనక్ దయాగ్నోస్టిక్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 130 మందిని పరీక్షించారు. కోటయ్య అనాథ వృద్ధాశ్రమానికి బస్తా బియ్యం అందజేశారు. పోలుదాసు రామకృష్ణ, చారుగుళ్ళ గురు ప్రసాద్, గొడవర్తి సుధాకరరావు,అమారా వీరాంజనేయులు, మేడూరి శ్రీనివాసరావు,టీ.ఎల్ ప్రతాప్,చింతా రమేష్, డి.వి.సురేష్, బదరీనాథ్, నారాయణ, కె.వి.సుబ్బారావు, రాముడు, రామేశ్వర ప్రసాద్, సాయిబాబు,మణి, శివాజీ వాకింగ్ సభ్యులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రభుద్ధ రిపబ్లికన్ పార్టీ జిల్లా అధ్యక్షునిగా లింగంగుంట రామలింగం నియామకం

విశాలాంధ్ర-ఒంగోలు : స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఆదివారం జరిగిన ప్రభుద్ధ రిపబ్లికన్ పార్టీ జిల్లా స్థాయి సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ దాసరి చెన్నకేశవులు ముఖ్య అతిథిగా పాల్గొని జిల్లా అధ్యక్షునిగా లింగంగుంట రామలింగంని నియమించటం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ దాసరి చెన్నకేశవులు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు రాజ్యాధికారం వైపు పయనించినప్పుడే అన్ని సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని అన్నారు. నూతనంగా ఎన్నుకోబడిన జిల్లా అధ్యక్షుడిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సాలె కృపారావు, గాయకుడు వద్దిముక్కల సురేష్, లింగంగుంట శ్రీను, పొంద్రా నాగరాజు, లింగంగుంట క్రాంతి కుమార్, మన్నెం రమేష్, సుదర్శి శ్రీను, వెల్చూరి బాల కోటేశ్వరరావు, పాలేటి కోటి తదితరులు పాల్గొన్నారు.

ప్రాధాన్యతా క్రమంలో సమస్యలు పరిష్కరిస్తా: సబ్ కలెక్టర్

విశాలాంధ్ర-త్రిపురాంతకం: ప్రాధాన్యతా క్రమంలో సమస్యలు పరిష్కరిస్తానని మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా అన్నారు. మండలంలోని పలు సమస్యలపై ఆదివారం విచారణ చేపట్టారు. ముందుగా లెల్లపల్లి, దువ్వలి, రామసముద్రం, మిట్టపాలెం గ్రామాల్లో పర్యటిం చారు. నీటి సరఫరా లేక పోవడంతో ట్యాంకర్ ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. ఈ మధ్య కాలంలో ప్రభుత్వం ట్యాంకర్ ద్వారా నీటిని సరఫరా నిలిపివేసింది. నిలిపివేసి ఏయే ప్రాంతాల్లో నీరు ఎంతమేర అవసరమౌతుంది నివేదిక ఇవ్వాలని ఆదేశాలు జారీచేశారు. అందులో భాగంగానే లెల్లపల్లి గ్రామంలో సబ్ కలెక్టర్ పర్యటించారు. ప్రజలతో మాట్లాడారు. తాగునీటి సమస్య అధికంగా వుందంటూ ఆయన దృష్టికి తీసుకొచ్చారు. గ్రామంలో కేవలం నాలుగు బోర్లు పనిచేస్తున్నాయని కేవలం 10 నిమిషాలు మాత్రమే నీటిని అందిస్తాయని అవేదన వ్యక్తం చేశారు. ఇంటికి రెండు బిందెలు మాత్రమే అందుతున్నాయన్నారు. యస్సీ కాలనీలో శ్మశానం,డ్రైనేజీ సమస్య అధికంగా వున్నదన్నారు. ప్రాధాన్యతా క్రమంలో సమస్యలు పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. అధికారులను ఈ విషయమై వివరణ కోరారు. గ్రామంలోఫ్లోరిన్ సమస్య అధికంగా వుందని అన్నారు. ఒక్కో ఇంట్లో ఎంత మంది సభ్యులు వున్నారు, పశువుల వివరాలు సేకరించి నివేదిక త్వరగా తమకు అందజేయాలి అని సబ్ కలెక్టర్ దేశించారు.అక్కడే వున్న మోటార్ పంపును పరిశీలించారు. సమస్య త్వరగా పరిష్కరిస్తానని అన్నారు.

ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే చర్యలు తప్పవు

త్రిపురాంతకం మండల కేంద్రము బాల త్రిపుర సుందరీ దేవి అలయా సమీపంలో ప్రభుత్వ భూమిలో నిర్మిస్తున్న అక్రమ కట్టదాలను పరిశీలించారు. కట్టడాలు నిర్మిస్తున్న వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారితో ఫోన్ లో మాట్లాడారు. మీరు ఎందుకు ఆక్రమణలు అడ్డుకోవడం లేదని రెవెన్యూ అధికారులను ప్రశ్నించారు. అనేకమార్లు హెచ్చరించామని, రాత్రి వేళ పనులు నిర్వహిస్తున్నారని సమాధాన మిచ్చారు. మరోసారి చేస్తే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయమని ఆదేశాలు జారీ చేశారు. 806 సర్వే నెంబర్ భూమిలో కొందరు అక్రమంగా సాగు చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ భూమి అని తెలిసే విధంగా బోర్డ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. డిప్యూటీ తహసీల్దార్ భ్రమరాంభ, వీఆర్ఓ శివ లింగయ్య, పంచాయతీ కార్యదర్శి శ్రావణ,ఇంజనీర్ అసిస్టెంట్ రామకృష్ణ వున్నారు.

కలిసికట్టుగా పనిచేద్దాం

టీడీపీ మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : కనిగిరి పట్టణంలో ఆదివారం పార్టీ కార్యాలయం అమరావతి గ్రౌండ్‌లో టీడీపీ మండల స్థాయి విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ముఖ్య అతిథులుగా పాల్గొన్న పార్టీ ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ మండలంలో పార్టీలో చేరిన వారిని కలుపుకుంటూ ఓటర్ లిస్టులో పేర్లు లేనివారివి తిరిగి చేర్పించి వారు ఓటు హక్కు వినియోగించుకునేలా కృషి చేయాలని నేతలకు సూచించారు. అలానే ప్రజల సమస్యలు తెలుసుకొని వెంటనే అధికారులకు తెలియజేసి వారి సమస్యలను వెంటనే పూర్తి చేయించాలన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. అలానే వైసిపి ప్రభుత్వం అభివృద్ధి చేయకుండానే ప్రజల సొమ్మును అప్పనంగా దోచేస్తున్న వైసీపీ నాయకులకు గుణపాఠం చెప్పటానికి ప్రజలు సిద్ధమయ్యారన్నారు. కష్టపడి పనిచేస్తూ చంద్ర బాబును ముఖ్యమంత్రిని చేయాలన్నారు. కనిగిరి నియోజకవర్గంలో టీడీపీ జెండా ఎగురవేసేలా కలిసికట్టుగా శ్రమించాలన్నారు. మండల అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, మాజీ మండల అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జి గాయం తిరుపతిరెడ్డి, మురహరి నరసయ్య, రఘునాథ్ కాశిరెడ్డి, ముప్పా రంగసాయి యాదవ్,గాయం రామిరెడ్డి,కందుల వెంకట సుబ్బారెడ్డి,గంగిరెడ్డి రమేష్‌రెడ్డి, చావలి వెంకటేశ్వర్లు, సానికొమ్ము బ్రహ్మారెడ్డి,విద్యా కమిటీ చైర్మన్ సానికొమ్ము వెంకటేశ్వర్‌రెడ్డి, కూడలి దశరథ,చీకటి వెంకట సుబ్బయ్య, కోటపాటి శేషయ్య, బ్రహ్మం గౌడ్, బాల నారాయణ యాదవ్,పెన్నా గురవయ్య, పెంచికల రామకృష్ణ,తాతిరెడ్డి వీరనారాయణరెడ్డి, గాయం కృష్ణారెడ్డి,బలసాని కోటయ్య, మాసేపోగు ఎర్రయ్య, యలనాటి చిన్నకోటయ్య, దేవిరెడ్డి రాజారామిరెడ్డి,దేవిరెడ్డి శ్రీనివాసులురెడ్డి,మోరా శశి కాంత్ రెడ్డి,కనకరాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీలోకి 25 దళిత కుటుంబాలు

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని చెట్టుమడుగు దళితవాడకు చెందిన 25 కుటుంబాలు ఆదివారం రాత్రి తెలుగుదేశం పార్టీలో చేరారు. కనిగిరి మాజీ శాసనసభ్యులు, టిడిపి ఇన్చార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పార్టీలో చేరిన వారికి కండువలుగప్పి సాదరముగా ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ బొల్లా నరసింహారావు చౌదరి, సర్పంచ్ సారమ్మ ,మార్కు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తికి ఘన స్వాగతం

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : నియోజకవర్గంలోని దోర్నాల మండలంలో సేఫ్టీ డ్రైవర్స్ అసోసియేషన్‌కు చెందిన డ్రైవర్లు, ఉపసర్పంచ్ షేక్ రసూల్ ఆధ్వర్యంలో దోర్నాల మండలంలో ఎర్రగొండపాలెం వైయస్సార్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్‌కు ఘన స్వాగతం పలికారు. ర్యాలీగా పూలు సల్లుకుంటూ, బాబులు అనంతరం యర్రగొండపాలెం నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ అనంతరం సేఫ్టీ డ్రైవర్స్ అసోసియేషన్ సభ్యులకు ఇంటి స్థలాలు లేని వారికి దోర్నాల ఉప సర్పంచ్ షేక్ రసూల్ తన సొంత నిధులతో కొనుగోలు చేసిన100 ప్లాట్లను సేఫ్టీ డ్రైవర్స్ అసోసియేషన్ కి రాసిఇచ్చిన ప్రకాశం జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి,దోర్నాల ఉప సర్పంచ్ రసూల్. వారికి ఇచ్చారు. మండల కన్వీనర్ గంటా వెంకట రమణారెడ్డి, మాజీ జెడ్పీటిసి అమ్మిరెడ్డి రామిరెడ్డి, ఎంపీపీ భర్త, బిసి సెల్ అధ్యక్షుడు,గుమ్మ పద్మజయలేష్, దోర్నాల సర్పంచ్ చిత్తూరు హరిక, చిన్న గుడిపాడుఎంపీటీసీ రాజాకృష్ణ, బొమ్మలాపురం ఎంపీటీసీ భర్త పొందుగుల వెంకట్ రెడ్డి, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మనసు పెట్టి చదివితే పదిలో మంచి మార్కులు

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : మనసు పెట్టి చదివితే పది పరీక్షలలో మంచి మార్కులు సాధించవచ్చని ప్రముఖ మనోవిజ్ఞాన, వ్యక్తిత్వ వికాస నిపుణులు వెల్‌విషర్ శంకర్ పదవ తరగతి బాలికలకు తెలియజేశారు. పి.వి.ఆర్. బాలికల ఉన్నత పాఠశాలలో ఓల్డ్ స్టూడెంట్స్ అలుమినీ ఆధ్వర్యంలో జరిగిన పరీక్షా ప్రేరణ శిక్షణను అందిస్తూ పరిశీలాత్మకంగా చదవాలని, తరగతి గదిలో టీచర్లు చెప్పేటప్పుడు శ్రద్ధగా వినాలని, నేర్చుకున్న విషయాలను పరీక్షలలో నేర్పుగా సమర్థవంతంగా రాయాలని శంకర్ తెలిపారు, మన మైండ్ పనిచేసే తీరును తెలియజేస్తూ పరిశీలన, ఏకాగ్రత పెంపొందించుకోవడానికి అనుసరించాల్సిన మార్గాలను వివరిస్తూ చదువు పట్ల ఇష్టాన్ని పెంచుకుంటూ ఎలా కృషి చేస్తే అనుకున్నన్ని మార్కులు ఎలా సాధించవచ్చో సోదాహరణంగా వివరించారు. ప్రధాన అధ్యాపకురాలు బి. లక్ష్మీప్రసన్న, ఉపాధ్యాయులు డి.మధు, డి జోస్నాదేవి, అల్యూమిని సభ్యులు బి.వి.సుబ్బారావు, ఓ. నరశింహశాస్త్రి, యం. శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

విజేత సెంట్రల్ ఆంధ్ర క్రికెట్ జట్టు

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : సివిఆర్ శర్మ క్రికెట్ గ్రౌండ్‌లో గత నాలుగు రోజులుగా ఆంధ్ర, తెలంగాణ నుంచి 12 టీములు పోటీల్లో పాల్గొన్నాయి. సెంట్రల్ ఆంధ్ర టీం విజేతగా నిలిచారు. వారిని ప్రముఖులు పారిశ్రామికవేత్త మండవ మురళీకృష్ణ, ప్రకాశం జిల్లా అభివృద్ధి వేదిక కార్యదర్శి మా రెళ్ళ సుబ్బారావు. సిటిజన్ ఫోరం అధ్యక్షులు కొల్లా మధు .శివం ఫౌండేషన్ చైర్మన్ గొల్లపూడి శ్రీహరి. డాక్టర్ ఎం కృష్ణారావు దోస్తీ ఫౌండేషన్ చైర్మన్ షేక్ మహబూబ్ .సినీ నటులు బీసీ సమైక్య సమితి రాష్ట్ర అధ్యక్షుడు దన్నారపు మస్తానావు .చైతన్య స్వరభారతి అధ్యక్షులు ఎన్. శరత్ బాబు. రీల్స్ సూపర్ స్టార్ డాక్టర్ మొగిలి దేవా తదితరులు అభినందించారు.

క్రికెట్ జట్టు సభ్యులకు అభినందనల వెల్లువ

విశాలాంధ్ర-తాళ్లూరు : ఆడుదాం ఆంధ్ర పోటీలలో జిల్లా స్థాయిలో జరిగిన క్రికెట్ పోటీలో జిల్లాలో ప్రథమ స్థానం సాధించిన నాగంబొట్ల వారి పాలెం సచివాలయం టీంను ఆదివారం మండల పరిషత్ కార్యాలయం వద్ద ప్రజా ప్రతినిధులు, అధికారులు అభినందించారు. ఈ సందర్భంగా ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, జడ్పిటిసి మారం వెంకట్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఐ వెంకటేశ్వర్ రెడ్డి, మంచాల ప్రియాంక నాగార్జున రెడ్డి ,మండల కో ఆప్షన్ సభ్యులు కరీముల్లా, ఎంపీడీవో కే యుగ కీర్తి ,వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సర్పంచులు ,ఎంపీటీసీలు ఆడుదాం ఆంధ్ర పోటీలలో జిల్లా స్థాయిలో గెలుపొంది రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు అర్హత సాధించిన నాగంబొట్ల వారి పాలెం సచివాలయ క్రికెట్ టీం ను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించడమే కాక వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు, ఈఓఆర్డి కే జి ఎస్ రాజు ,నాగం బొట్ల వారి పాలెం గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి మహిళా వాలీబాల్ విజేత ఆలకూరపాడు

విశాలాంధ్ర- టంగుటూరు: ఆడుదాం ఆంధ్ర ప్రకాశంజిల్లా వాలీబాల్ మహిళల విభాగంలో ఆలకూరపాడు సచివాలయం జట్టు జిల్లాస్థాయిలో విజేతగా నిలిచింది.శుక్రవారం ఒంగోలులోని మినిస్టేడియంలో ఫైనల్స్ జరిగాయి, విజేతగా నిలిచిన ఆలకూరపాడు సచివాలయం జట్టుకు ప్రకాశంజిల్లా జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత చేతుల మీదుగా ట్రోఫీని అందజేశారు. ఈ జట్టులోని సభ్యులను ఆలకూరపాడు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాకా వెంకటేశ్వరరెడ్డి అభినందించారు. ఆయన మాట్లాడుతూ ఈ జట్టులోని సభ్యు లందరూ మా పాఠశాల పూర్వవిద్యార్థులు, వారు మండల స్థాయిలో విజేతగా గెలిచి, జిల్లాస్థాయిలో కూడా ప్రథమ స్థానంలో నిలబడటం ఎంతోగర్వంగా ఉందని అంతేకాకుండా ఈ నెల 9వతేది నుండి వైజాగ్ లో రాష్ట్రస్థాయి ఆడుదాం ఆంధ్రా లో కూడా విజేతగా ప్రకాశంజిల్లా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. గత పది సంవత్సరాలుగా ఆలకూరపాడు జిల్లాస్థాయి ఉన్నత పాఠశాల నుండి ఎంతో మంది బాలికలు మహిళా వాలీబాల్ విభాగంలో జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి, జాతీయస్థాయిలలో రాణిస్తున్నారని, మహిళా వాలీబాల్ అంటేనే ఆలకూరపాడు అని మా పాఠశాలకు మా విద్యార్థులు కీర్తిని తీసుకురావడం హర్షణీయమని అన్నారు. విద్యార్థులను జాతీయస్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దటంలో వ్యాయమ ఉపాధ్యాయుల కృషి అభినందనీయమని, వారితో పాటు విద్యార్థుల తల్లిదండ్రుల సహకారం మరువలేనిదని అన్నారు. ఆలకూరపాడు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల వ్యాయమ ఉపాధ్యాయులు వెంకట్రావు మాట్లాడుతూ ఈ గ్రామంలో పిల్లలకు చదువులతో పాటు ఆటలలో కూడా ఇంతగా రాణించడంలో ప్రధానోపాద్యాయుల కృషి అనిర్వచనీయమని అన్నారు.

దుష్టపాలనలో.. అంధకారంలోకి రాష్ట్ర భవిష్యత్: గొట్టిపాటి

విశాలాంధ్ర - బల్లికురవ : రాష్ట్రంలో దుష్టపా లనతో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రాష్ట్ర భవిష్యత్తు అంధకా రంలోకి వెళ్లిందని అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవి కుమార్ అన్నారు. సంతమాగులూ రు మండలం మిన్నెకల్లు గ్రామంలో ఆదివారం ఓ కార్యక్రమానికి హాజ రైన గొట్టిపాటి స్థానిక నేతలతో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం గాలి బలంగా వీస్తోందని, చంద్రబాబును మళ్లీ ముఖ్య మంత్రిని చేయాలన్న ఆకాంక్ష అన్నివర్గాల ప్రజలలో కనిపిస్తోందన్నారు. గ్రామాలలోని నేతలు ఓటరు జాబితాను సరి చూసుకోవాలని, అధికార పార్టీ నేతలు బయట ప్రాంతాలకు చెందిన వారి ఓట్లను చేర్పులకు పాల్పడుతున్నారని జగన్ రెడ్డికి వ్యవస్థలను దుర్వినియోగం చేయడం అలవాటుగా మారింద న్నారు. ఓటమి భయంతో అనేక అక్రమాలకు పాల్పడుతున్నారని జరగబోయే ఎన్నికల్లో దొంగ ఓట్లు వేయించుకుని,మరోసారి ప్రజల నెత్తిన కూర్చోవాలని కుట్రలు చేస్తున్నారన్నా రు.95 శాతం మేనిఫెస్టో అమలు చేశానని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం ఈ ముఖ్యమంత్రి ఒక్క హామీ అయినా సంపూర్ణంగా అమలు చేశారా అని ప్రశ్నించారు.టిడిపి సూపర్ సిక్స్ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లడం జరుగుతుందని ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించిందని, మరికొన్ని పథకాలతో తెలుగుదేశం జనసేన ఉమ్మడి మేనిఫెస్టో వారం రోజుల్లో రాబోతుందన్నారు.

సంపూర్ణ మద్యనిషేధం చేస్తానని మాయ మాటలు చెప్పి మద్యం ద్వారా తాడేపల్లి ప్యాలెస్‌కి ధన ప్రవాహం చేస్తున్నావని సిద్ధమా లేక నీకు ఎదురొస్తున్న అనేకమంది ప్రజాస్వామ్య వాదులను ఇబ్బందులు గురి చేస్తున్నందుకు సిద్ధమా,ప్రత్యేక హొదాతెచ్చి నిరుద్యోగులకు ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ఉద్యోగాలు ఇస్తానని మాయమాటలు మోసం చేసినందుకు సిద్ధమా అని అన్నారు.జగన్ ఎన్ని రకాలుగా సిద్ధమైన ఎదుర్కొనేందుకు మేము సంసిద్ధంగా ఉన్నామన్నారు.నువ్వు ఓట్ల అడిగే ముందు గత ఎన్నికల్లో సిపిఎస్ రద్దు, పోలవరం ప్రాజెక్టు పూర్తి,ప్రత్యేక హోదా తీసుకొచ్చి ఓట్లు అడుగు తానని ఉత్తమకుమార ప్రగల్భాలు పలికిన జగన్ రెడ్డి ఇప్పుడు ఓట్లు ఎలా అడుగు తాడని ధ్వజ మెత్తారు.ఓట్లు అడిగే ముందు బిసిలు, దళితులు, మైనార్టీలపై జరుగుతున్న దాడులపై సమాధానం చెప్పాలన్నారు.జగన్ రెడ్డి కుటుంబంలో చంద్ర బాబు చిచ్చు పెడుతున్నా రని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా తప్పుబ ట్టారు.తల్లిని,చెల్లిని తరిమేసింది ఎవరో రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారన్నారు. రాష్ట్రంలో టిడిపి - జనసేన కూటమి విజయాన్ని ఏ దుష్టశక్తి ఆపలేదన్నారు. ప్రజాభిమానం మెండుగా ఉన్న టిడిపి - జనసేన కూటమి వచ్చే ఎన్నికల్లో 160 స్థానాలకు తగ్గకుండా విజయం సాధించడం ఖాయమని గొట్టిపాటి స్పష్టంచేశారు.

కాంగ్రెస్ బాపట్ల ఎమ్మెల్యే టికెట్ ఆశిస్తున్నా: పఠాన్ రాజేశ్

విశాలాంధ్ర - బాపట్ల : కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే టికెట్‌ను ఆశిస్తున్ననాని మైనార్టీ జిల్లా అధ్యక్షులు పఠాన్ రాజేశ్ తెలిపారు. కేంద్ర మాజీ మంత్రి జేడీ శీలంకు రాజేశ్ దరఖాస్తును అందజేశారు. తనకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎమ్మెల్యే టికెట్ కేటాయిస్తే ఇప్పటివరకు పార్టీ కోసం ఎంతో కష్టపడి పని చేశాను రాబోయే రోజుల్లో కూడా పార్టీ బలోపేతానికి బాపట్ల నియోజక వర్గం నుండి మరింత కృషి చేస్తామని జెడి శీలంకు హామీ ఇచ్చినట్టు చెప్పారు. నియోజ కవర్గంలో అనునిత్యం మైనారిటీ లకు అందు బాటులో ఉంటామన్నారు. కులమత బేధాలు లేకుండా నియోజకవర్గ ప్రజలకు సేవ చేసుకునే భాగ్యాన్ని తనకు కలిగించాలని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ అంటే ఎంతో ప్రజా రంజకమైన పార్టీ అని ప్రజలందరికీ నమ్మకం ఉంది నన్ను మరింత ప్రోత్సహిస్తే ప్రజా రంజకమైన పాలన సాగిస్తానని ఆయన పేర్కొన్నారు.ప్రస్తుత ప్రభుత్వ ఎమ్మెల్యేల తీరును ప్రజలు గమనిస్తూనే ఉన్నారన్నారు.తనకు ఒక్క అవకాశం కనుక ఇస్తే ప్రజలకు మంచి సేవలు చేసుకుంటూ పార్టీపై మరింత నమ్మకాన్ని ప్రజల్లో చిరస్థాయిగా ఉండేలా చేస్తానని రాజేష్ తెలియజేశారు. కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం, జిల్లా అధ్యక్షులు గంటా అంజిబాబు,పట్టణ మహిళా నాయకురాలు దండు రేణుక,మాజీ కౌన్సిలర్ బక్కా రోశయ్య పాల్గొన్నారు.

ఫొటోగ్రాఫర్ నాగరాజుకు సన్మానం

విశాలాంధ్ర - బాపట్ల రూరల్ : మండలంలోని ముత్తాయిపాలెం గ్రామానికి చెందిన ప్రముఖ ఫొటోగ్రాఫర్ పీ.వి.ఎస్ నాగరాజుకు గౌరవ డాక్టరేట్ వచ్చిన సందర్భంగా ఉమ్మడి గుంటూరు జిల్లా ఫొటోగ్రాఫిక్,అలైడ్ ట్రేడ్ వెల్ఫేర్ అసోసియేషన్(పట్వా) కార్యవర్గ కమిటి నాగరాజును ముత్తాయపాలెంలోని పవన్ డిజిటల్ స్టూడియోలో సన్మానించి అభినందించారు.పట్వా అధ్యక్షుడు సంకా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఫొటోగ్రఫీ రంగంలో నాగరాజుకి గౌరవ డాక్టరేట్ రావటం మాకు చాలా సంతోషంగా ఉందన్నారు.నాగరాజుకి ఇప్పటివరకు జాతీయస్థాయిలో అంతర్జాతీయస్థాయిలో దాదాపు 181 అవార్డ్స్ రావటంతో పాటు సేవాకార్యక్రమాలు చేయటం వలన గుర్తించి ఈ అవార్డు ఇవ్వటం ఉమ్మడి గుంటూరు జిల్లాకే గర్వకారణమన్నారు.పట్వా ప్రదాన కార్యదర్శి డి.శంకరరావు మాట్లాడుతూ నాగరాజు పట్వా మెంబరుగా ఉన్నందుకు మాకు చాలా సంతోషంగా ఉందన్నారు.ఇంకా ముందు ముందు మరెన్ని అవార్డ్స్ రావాలని ఉమ్మడి గుంటూరు జిల్లాకి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమములో పట్వా ఉపాధ్యక్షుడు ఎ.ఎం షరీఫ్,సహాయ కార్యదర్శి కె.దుర్గాప్రసాద్,కోశాదికారి టి.హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ స్టేట్ ఇన్విటేషనల్ కరాటే చాంప్

వైఎస్ఆర్ మాస్టర్ ఆర్ట్స్ అకాడమి

విశాలాంధ్ర - బాపట్ల : స్థానిక టిటిడి కల్యాణ మండపంలో ఇంటర్ స్టేట్ ఇన్విటేషనల్ చాంపియన్షిప్ ఆదివారం నిర్వహించారు. వై.ఎస్.ఆర్ మాస్టర్ ఆర్ట్స్ అకాడమీ ఫౌండర్ ఎర్ర నాగేశ్వరరావు ఆధ్వర్యంలో 20 జిల్లాలకు సంబంధించిన 300 మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. ఇండియన్ కరాటే టీం చీఫ్‌కోచ్ కీర్తన్ కొండ్రు ఎం.ఎల్ శాస్త్రి ప్రెసిడెంట్ (ఎస్‌కేఓఎపీ) ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఓవరాల్ ఛాంపియన్షిప్ మొదటి స్థానం వై.ఎస్.ఆర్ మాస్టర్ ఆర్ట్స్ అకాడమి బాపట్ల, రెండో స్థానం ప్రకాశం జిల్లా కైవసం చేసుకున్నాయి. ఇందులో భాగంగా 40 బంగారు పతకాలు,20 రజిత పతకాలు,8 కాంస్య పత కాలు వై.ఎస్.ఆర్ మాస్టర్ ఆర్ట్స్ అకాడమీ బాపట్ల విద్యార్థులు సాధించారు. ఛాంపియన్షిప్ టెక్నికల్ డైరెక్టర్ ఎన్.మోహన్‌రావు,ఛాంపియన్షిప్ చీఫ్ రిఫరీగా ఎస్. వెంకటేశ్వరరావు వ్యవహరించారు.విశిష్ట అతిథులుగా మన్నే శ్రీనివాసరావు, కె.మల్లికార్జున్ రావు పాల్గొన్నారు.

సందేశాత్మకంగా హాస్య నాటికల ప్రదర్శనలు

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : ముమ్మనేని సిద్ధార్థ కళా పీఠం సౌజన్యంతో నాలుగు రోజులు పాటు సిద్ధార్థ ఆడిటోరియంలో సుమధుర కళానికేతన్ ఆధ్వర్యంలో జరుగుతున్న 26వ తెలుగు హాస్య నాటికల ప్రదర్శనలు, సుమధుర స్వర్ణోత్సవ వేడుకలలో నాలుగువరోజు అదివారం నాటి ప్రదర్శనలు సమకాలీన సమస్యలతో హాస్యాన్ని పండిస్తూ ప్రదర్శితమ య్యాయి. ఆదివారం నాటి ప్రదర్శనలలో ప్రథమ ప్రదర్శనగా శ్రీ దుర్గా మల్లేశ్వర సిద్ధార్థ మహిళా కళాశాల (విజయవాడ)సమర్పణలో ఎం ఎస్ నారాయణబాబు రచించగా వాసు దర్శకత్వం వహించిన ఇంకానా నాటిక, ద్వితీయ ప్రదర్శనగా బి స్టూడియో (హైదరాబాద్) సమర్పణలో ప్రత్యేక ప్రదర్శనగా మహమ్మద్ ఖదీర్ బాబు రచించిన జాన్ బషీర్ దర్శకత్వం వహించిన న్యూ బాంబే టైలర్స్ నాటికలు ప్రదర్శితమయ్యాయి.